ప్రజాశక్తి

శుక్రవారం 10 మే 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి

విలేకరులతో మాట్లాడుతున్న అనంతపురం కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్

పోలింగ్‌కు ముందు

72 గంటలు అత్యంత కీలకం

పాత్రికేయులతో కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సమయం దగ్గర పడుతోందని, పోలింగ్ ముందు 72 గంటలు అత్యంత కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు పండుగ వాతావరణంలో, ఉత్సహంతో ముందుకు వచ్చి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలవేళ జిల్లాలో ఎఫ్ఎస్‌టిలు, ఎస్ఎస్‌టిలను మరింత ప్రణాళికతో విధులు నిర్వహించే ఏర్పాట్లు చేశామన్నారు. ఎలాంటి ప్రతాలు లేకుండా రూ.50 వేలకు పైబడి డబ్బు తీసుకెళుతున్నట్లయితే దానిని సీజ్ చేస్తామన్నారు. బ్యాంకుల్లో రూ.లక్షకు మించి లావాదేవీలు జరిగితే ఎన్నికల వ్యయ పరిశీలకులకు జాబితా ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయన్నారు. యూపీఐ పేమెంట్లపై కూడా నిఘా ఉంచామన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేలా నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందన్నారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల తర్వాత ఎటువంటి ప్రచారాలు, ర్యాలీలు, రోడ్ షోలు ఉండరాదన్నారు. పోలింగ్ సమయానికి కేంద్ర బలగాలు కూడా జిల్లాకు చేరుకుంటాయని తెలియజేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవరూ ఫోన్ తీసుకురావడానికి వీలు

మిగతా 3లో

ప్రలోభానికి క్వాలిటీ చెక్..!

◆ రాజకీయంగా ప్రత్యర్థులమే... డబ్బుకాడ ఇద్దరం ఒకటవుదాం ◆ ప్రలోభాల్లో కొత్త ఎత్తుగడలు

ప్రజాశక్తి-అంతపురం ప్రతినిధి

ఎన్నికల్లో ఓటర్లను వివిధ రూపాల్లో ఎరవేసే ప్రయత్నాలు సాగుతుండటం పరిపాటే.. అయితే ఈ ప్రలోభాల్లోనూ కొత్త ఎత్తుగడలకు పోతుండటం గమనార్హం. ఓటర్ల జాబితాల్లోనున్న పేర్లు ఖచ్చితమేనా.. ఏదీ లోటుపాట్లు ఉన్నాయా అన్నది పరిశీలించే పని సాధారణంగా అధికారులకు ఉంటుంది. కాని అధికారుల కంటే ఇప్పుడు పోటీ చేసే అభ్యర్థులకు ఉంటుండటం గమనార్హం. నియోజకవర్గంలో రెండు లక్షలకుపైగా ఓటర్లు ఉంటారు. వాటన్నింటినీ క్వాలిటీ చెక్ అని ఒకటి, రెండుసార్లు ఓట్లను పరిశీలించి మరి డబ్బును అందజేసే కార్యక్రమాలు పెట్టుకుంటూ ఉండటం గమనార్హం. ఆ ఓటరు అక్కడున్నాడా లేదా అన్నది తమ అనుయాయుల ద్వారా చెక్ చేసుకుని డబ్బులను వారికి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకోసం ఎన్నికలకు ముందు నుంచే కొంత మంది సిబ్బందిని నియమించుకున్నారు. ప్రత్యేకంగా ఈ బృందాలు ఓటర్లను పరిశీలించడం, వారికి మొబైల్ ఫోన్‌లో ఒకటి, రెండుసార్లు తమ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తులు చేయడం జరుగుతూ వస్తోంది. ఓటింగ్‌కు సమయం ఆసన్నమవడంతో ఓటరు జాబితా వారీగా ఓటర్ల అసలైన వారా కదా అని గుర్తించి వారికి డబ్బులు చేర్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. దానికి ప్రత్యేకంగా కోడ్‌లను ఏర్పాటు చేసుకున్నారు. క్వాలిటీ చెక్ పేరుతోనూ చెక్ చేసుకుని మరీ పంపిణీ చేస్తున్నారు. ఈ రకంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి

డబ్బు ఓటర్లకు చేర్చే కార్యక్రమాలను వెరిఫై చేసుకుని మరీ పంపిణీ చేస్తున్నారు.

రాజకీయంగా ప్రత్యర్థులమే కానీ..!

రాజకీయంగా ప్రత్యర్థులమే కాని డబ్బు కాడా ఒకటవుదామా అని కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఒకటవుతుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎందుకంటే రాజకీయంగా పరస్పరం సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకుని శత్రువుల్లాగా మెలుగుతున్నారు. డబ్బు విషయానికి వచ్చేసరికి ఇరు పార్టీల నేతలు రహస్య ఒప్పందాలు చేసుకుని ఇంతే పంచుదామని అంగీకారానికి వచ్చినట్టు పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రకంగా ఉమ్మడి జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఈ రకంగా ఒప్పందాలు చేసుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా చోట్ల రెండు వేలకు పైగా ఓటుకు డబ్బులు పంపిణీ చేస్తుండగా ఈ ఒప్పందాలు కుదిరిన చోట

మిగతా 3లో

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

◆ సూపర్ సిక్స్ హామీలు మోసం

◆ అక్క చెల్లెమ్మలు బాగుండాలంటే ఫ్యాన్‌కే ఓటేయండి

◆ కళ్యాణదుర్గం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

అధికారం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు కాని హామలను ఇస్తూ మోసం చేయాలని చూస్తున్నారని దీనిని ప్రజలెవరూ నమ్మొద్దంటూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తెలియజేశారు. గురువారం నాడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో వైసిపి ఎన్నికల ప్రచార బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కళ్యాణదుర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. ఆయన ఎన్నికల మేనిఫెస్టో మొత్తం తప్పులతడక అన్నారు. అమలు చేయలేని హామీలనిచ్చి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధం అయ్యారని విమర్శించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని హామీలు గుర్తించి ఐదేళ్లు కాలయాపన చేశాడన్నారు. మహిళలకు సున్నా వడ్డీ ఇచ్చి అదనంగా రుణాలు మంజూరు చేసి

మిగతా 3లో

మత్స్య సంపద దోపిడీ..!

'పురం'లో అధికార పార్టీ కౌన్సిలర్ దుశ్చర్య

2లో..

16లో

నివాళులు అర్పిస్తున్న వామపక్ష పార్టీ నాయకులు, సానుభూతిపరులు

జనం గుండెల్లో నిలవడమే కమ్యూనిజం

కొట్నూరు చెరువులో పట్టిన చేపలు

మత్స్య సంపద దోపిడీ..!

- 'పురం'లో అధికార పార్టీ కౌన్సిలర్ దుశ్చర్య
- గడువు ముగిసినా చేపల వేట
- ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని మత్స్యశాఖ
- తమకేం సంబంధం లేదన్నట్లుగా మున్సిపల్ శాఖ

ప్రజాశక్తి-హిందూపురం

చెరువులు నిండితే మత్స్య సంపదను, నిండక పోతే చెరువు స్థలాలను కబ్జాలు చేసుకుని అధికార పార్టీ నేతలు ఆరగించడం పరిపాటిగా మారింది. హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని కొట్నూరు చెరువులో ఇటీవల మత్స్య సంపద దోపిడీకి గురవుతోంది. అధికార పార్టీ కౌన్సిలర్ ఒకరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేపలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిని నియంత్రించాల్సిన అధికారులు ఒకరిపై ఒకరు వేసుకుంటూ మౌనంగా ఉండిపోతున్నారు. చాలా ఏళ్ల తర్వాత హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని కొట్నూరు చెరువు నిండింది. దీంతో మత్స్య శాఖ వారు చేప పిల్లలను వదిలారు. అవి పెరిగి, పెద్దవి అయ్యాయి. చేపలు పట్టేందుకు గతేడాది మత్స్య శాఖ బహిరంగ వేలంపాట నిర్వహణ నిమిత్తం అనుమతులు ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు సూచిస్తూ లేఖ రాసింది. మత్స్య శాఖ సూచనల మేరకు మున్సిపల్ శాఖ అధికారులు చెరువును బహిరంగ వేలం వేయడానికి సిద్ధమయ్యారు. ఈ సమయంలో మత్స్య సంపదపై కన్నేసిన అధికార పార్టీ కౌన్సిలర్ చక్రం తిప్పాడు. చెరువు పరిధి తన ఆధీనంలో ఉందని అందులో చేపల ద్వారా వచ్చే ఆదాయంతో వార్డులో అభివృద్ధికి ఉపయోగిస్తానంటూ అధికారులకు తెలిపాడు. అధికార పార్టీ నేత ఈ విధంగా చెప్పడంతో చేపల చెరువుకు వేలం పాట నిర్వహించే విషయంలో అధికారులు వెనక్కు తగ్గారు. ఆ తరువాత లక్షలు విలువజేసే చేపల చెరువును కేవలం రూ.32 వేలకు అధికార పార్టీ నేతకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వేలం పాట దక్కించుకున్న వ్యక్తులు ఆ తరువాత అనధికారికంగా వార్డులో ఆలయం ఎదురుగా చెరువుకు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో రూ.11 లక్షలకు చేపల పట్టేందుకు వేలంపాటలో ఒకరు దక్కించుకున్నారు. ప్రభుత్వం అధికారికంగా రూ.32వేలకు ఇవ్వగా, అనధికారికంగా మాత్రం రూ.11 లక్షలకు వెళ్లింది. అదనంగా వచ్చిన డబ్బును వార్డులో అభివృద్ధి పనులకు వినియోగిస్తామంటూ అధికార పార్టీ కౌన్సిలర్ తెలియజేశారు. అదనంగా వచ్చిన డబ్బులు వార్డులో అభివృద్ధి పనులకు వినియోగం అయ్యాయా.. లేదా..? అన్న దానిపై స్పష్టత లేదు.

గడువు తీరినా చేపల వేట

వేలంపాట నిర్వహణ అనంతరం దానిని దక్కించుకున్న వ్యక్తి తమిళనాడుకు చెందిన ఓ మత్స్య వ్యాపారికి సబ్ కాంట్రాక్ట్‌కు ఇచ్చారు. చేపలు పట్టేందుకు అధికారులు వేలం పాటలో నిర్వహించిన కాంట్రాక్టు గడువు గత ఏడాది సెప్టెంబర్‌తో ముగిసింది. అయినా చెరువులో ఇప్పటికీ చేపలను పడుతున్నారు. చెరువులో ప్రతి రోజూ చేపలను పట్టి తమిళనాడుకు ఎగుమతి చేస్తున్నారు. ఈ విషయంపై వార్డులో ఉన్న కొంతమంది మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సమయంలో మత్స్యా శాఖ అధికారులు గడువు ముగిసిన నేపథ్యంలో మళ్లీ బహిరంగ వేలం వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచిస్తూ లేఖ రాశామన్నారు. కాల పరిమితి ముగిసిన అనంతరం చేపలు పడితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు ఈ రకంగా అయితే చెప్పారు గానీ చేపలు పట్టే కార్యక్రమం మాత్రం ఆగలేదు. బహిరంగంగానే చేపలు పడుతున్నా మత్స్య శాఖ అధికారుల చర్యలు మాత్రం లేవు. మున్సిపల్ అధికారులు కూడా దీనిపై మౌనమే ప్రదర్శిస్తున్నారు. అధికార పార్టీ కౌన్సిలర్ కావడంతో ఆయనపై చర్యలు తీసుకునేందుకు రెండు శాఖలు వెనుకడుగు వేస్తున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్, మత్స్యశాఖ అధికారులు మౌననిద్ర వీడి మత్స్య సంపదను దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తమిళనాడుకి ఎగుమతి చేసేందుకు సిద్ధం చేస్తున్న చేపల బాక్సులు

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Kandikunta Venkata Prasad, Door No.3-5 Beside Rama Swamy Temple, Hindupur Road, Kadiri-515 591, Sri Sathya Sai District.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections of Legislative Assembly, A.P. 2024**

Name of Constituency : **161-KADIRI constituency**

I Kandikunta Venkata Prasad ,(name of candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SI. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Not applicable	Cr.No. 247/2023 of Kadiri Town P.S. 19-09-2023	Crime Stage	Sec.188; 341 r/w 34 of IPC: Disobedience to order duty, promulgated by public servant; Punishment for wrongful resistant; ACt done by several persons in furtherance of common intention.
2	Not applicable	Cr.No. 244/2023 of, Kadiri Town P.S. , 16-09-2023	Crime Stage	Sec.143, 341;188 r/w 149 of 1PC. Being member of unlawful assembly; Punishment for wrongful resistant; Disobedience to order duly promulgated by public servant] every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
3	Not applicable	Cr. No. 167/2023 of Anantapur II Town P.S. 27-09-2023	Crime Stage	Sec.188, 341 r/w 34 of IPC. Disobedience to order duly promulgated by public servant; Punishment for wrongful resistance; Act done by several persons in furtherance of common Intention.
4	Not applicable	Cr.No. 92/2023 of Kadiri Town P.S. 27-02-2023	Crime Stage	Sec.147, 148, 307, 324, 506 r/w 149 of IPC; Sec.3(1)(r)(s) of SC, ST POA Act. Punishment for rioting; rioting armed with deadly weapons; attempt to murder; voluntarily causing hurt by dangerous weapons or means; punishment for criminal intimidation; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object; intentionally insults or intimidates with intent to humiliate a member of a'Scheduled Caste or a Scheduled Tribe in any place within public view.
5	Not applicable	Cr.No. 91/2023 of Kadiri Town P.S. 26-02-2023	Crime Stage	Sec.147, 148, 332 r/w 149 of IPC. Punishment for rioting; rioting armed with deadly weapons; voluntarily causing hurt to deter public servant from his duty; every member of unlawful assembly guilty of offence, committed in prosecution of common object.
6	Not applicable	Cr.No. 90/2023 of Kadiri Town P.S. 26-02-2023	Crime Stage	Sec.147, 148, 448, 324, 353 r/w 149 of IPC Punishment for rioting; rioting armed with deadly weapons; punishment for house trespass; voluntarily causing hurt by dangerous weapons or means; assault or criminal force to deter public servant from discharging of his duty; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.

తరువాయి 3లో..

7	Not applicable	Cr. No. 88/2023 of Kadiri Town P.S. 25-02-2023	Crime Stage	Sec.147, 148, 353, 506 r/w 149 of IPC. Punishment for rioting; rioting armed with deadly weapons; assault or criminal force to deter Public servant from discharging of his duty; punishment for criminal intimidation; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
8	Not applicable	Cr. No. 314/2022 of Kadiri Town P.S. 21-11-2022	Crime Stage	Sec.341, 188, 143 r/w 149 of IPC. Punishment for wrongful resistant; Disobedience to order duly promulgated by public servant; Being member of unlawful assembly; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
9	Not applicable	Cr. No. 279/2022 of Kadiri Town P.S. 14-10-2022	Crime Stage	Sec.153-A, 500, 505, 509 of IPC. Promoting enmity between two groups; punishment for defamation; statements conducing to public mischief; word, gesture or act intended to insult the modesty of a women.
10	Not applicable	Cr. No. 242/2022 of Kadiri Town P.S. 24-08-2022	Crime Stage	Sec.353 r/w 34 of IPC. Assault or criminal force to deter public servant from discharging of his duty; Act done by several persons in furtherance of common intention.
11	Not applicable	Cr. No. 579/2021 of Kadiri Town P.S. 07-11-2021	Crime Stage	Sec.504, 506, 509 r/w 34 IPC Sec.66- E, 67-A IT Act, 2008. Intention to insult with intend to provoke breach of peace; punishment for criminal Intimidation; word, gesture or act intended to Insult the modesty of a women; Act done by several persons in furtherance of common Intention; whoever intentionally or knowingly captures, publishes or transmits the image of a private area of a person without his/her consent under circumstances violating the privacy of person; punishment for publishing or transmitting of material containing sexually explicit act in electronic form.
12	I AJFCM Court, Anantapuramu	Cr.No. 275/2021 of Anantapur 11 Town' P.S. 24-05-2021	Summons stage	Sec.188 of IPC, Sec.51(b), 54 DMA, 2005: Disobedience to order duly promulgated by public servant; Failure of an officer to perform the duty under the Act; Punishment for false, warning.
13	Not applicabl	Cr.No. 243/2021 of Kadiri Town P.S. 29-05=2021	Crime stage	Sec.188 r/w 34 of IPC;-Sec.51(b) of D.M.Act, 2005: Disobedience to order duly promulgated by public servant; Act done by several persons in furtherance of common intention; Failure of an officer to perform the duty under the Act.
14	Not applicabl	Cr.No. 188/2021 of White Fields P.S.	CrI. P.No. 1621 /2023 filed before Karnataka High Court; stayed, further investigation.	Sec.506; 447, 324 r/w.34 of IPC. Punishment for criminal intimidation; Criminal trespass; voluntarily causing hurt by dangerous weapons or means; Act done by several persons in furtherance of common intention.

తరువాయి 4లో..

కుష్టు వ్యాధి వార్డును సందర్శించిన డిఎంహెచ్ఒ

కుష్టు వ్యాధి వార్డును పరిశీలిస్తున్న డిఎంఅండ్హెచ్ఒ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం పట్టణం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని కుష్టు వ్యాధి వార్డు విభాగంలో గురువారం పెచ్చులూడిన భవనాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ఈబి.దేవి సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడ ఇన్ పేషంట్లుగా చేరుతున్న వారి వివరాలు, నెల వారీగా ఉన్న పేషంట్ల వివరాలు, ఓపీ సంఖ్య తదితర సేవల గురించి ఆరా తీశారు. పెచ్చులూడిన వార్డు స్థితిగతుల గురించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్తో చర్చించారు. తగిన వసతులు అక్కడి ప్రాంగణంలో కల్పించాలని కోరుతామని తెలిపారు. విధుల్లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ను మైక్రో స్కోపీ పరీక్షలు, ఇతర పరీక్షలు మెరుగ్గా చేయాలని సూచించారు. డ్యూటీ నర్సులను వ్యాధి గ్రస్తులను ఆదరించి ఆప్యాయంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెడికల్ ఆఫీసర్ డా॥శివారెడ్డి, న్యూక్లియర్స్ మెడికల్ ఆఫీసర్ డా॥గంగాధర్ రెడ్డి, సూపరిండెంట్ విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF VI''' ADDL. DISTRICT JUDGE::GOOTY
G.W.O.P. No. 25/2024

BETWEEN:
Smt K.Kalpana, W/o Late Kummetha Surya Bhaskar Reddy Hindu, aged about 36 years, house wife, R/o Kesavarayanipeta Village, Chandana Post, Yadiki Mandal, Ananthapuramu Dist. **...PETITIONER**

AND

NIL **...RESPONDENT**

అనంతపురం జిల్లా యాడికి మండలము, కేశవరాయునిపేట గ్రామ నివాసి అయిన అర్జీదారురాలు శ్రీమతి కె.కల్పన, మహారాజశ్రీ గుత్తి ఆరవ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో గార్డియన్ ఓ.పి.నెం.25/2024 అను కేసును తన కుమారుడు కె.మహేశ్వర రెడ్డికి చెందిన షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనర్ చదువు మరియు ఆరోగ్య అవసరాలకు అమ్ముకొనుటకు అనుమతి కోరుతు దాఖలు చేసియున్నారు. సదరు అర్జీలో తనను గార్డియన్గా నియమించమని కోరుతూ పై అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీనందు ఎవరికైన ఏమైన అభ్యంతరాలున్న యెడల మహారాజశ్రీ గుత్తి ఆరవ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో వాయిదా తేది:10/05/2024 వ తేదిన హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును.

SCHEDULE

Property situated in RD of Ananthapuramu, SRD of Yadiki within Chandana Village limits with the following particulars:

BABU	Sy. No.	A.C.	Hectors
Govt Dry	307-B	4.16 acres poora	1.684

SRI M.SREEDHAR,
ADVOCATE FOR THE PETITIONER,
GOOTY

మొదటి పేజీ తరువాయి

72 గంటలు అత్యంత కీలకం

లేదన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ను పంపిణీ చేస్తామన్నారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కోసం అవసరమైన సిబ్బందిని నియమించామని, ఎలాంటి గొడవలు, హింస లేకుండా ఎన్నికల నిర్వహణ కోసం చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఏవైనా గొడవలు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోసం సరిపోయేంత సిఎపిఎఫ్ బలగాలు వచ్చాయని, జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఓటు వేసేందుకు అవసరమైన నమ్మకం కలిగేలా పల్లె నిద్ర, ఫ్లాగ్ మార్చ్, వాహనాల తనిఖీ లాంటి కార్యక్రమాలు, ఎఫ్.ఎస్.టి ల ద్వారా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్యంలో ఒక పండుగలా ఎన్నికల నిర్వహణకు కషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, నోడల్ అధికారులు లలితా బాయి, రఘునాథ్ రెడ్డి, బసవరాజు, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ మంగు శ్రీరామ్, విజిలెన్స్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ బాలకష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

ప్రలోభానికి క్వాలిటీ చెక్

వెయ్యి రూపాయలు ఓటుకు పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు ప్రచారం నడుస్తోంది. మరికొన్ని చోట్ల కూడా ఈ రకమైన ఒప్పందాలకు చర్చలు జరుపుకుంటున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ రకంగా రాజకీయ ప్రత్యర్థులు డబ్బుల పంపిణీ దగ్గరకు వచ్చే సరికి ఒకటైపోతుండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఇప్పటికే ఆ రకమైన ఒప్పందాల ప్రకారమే పంపిణీలను సైతం మొదలు పెట్టారు. ఇక సమయం కూడా దగ్గరవుతుండటంతో ప్రాంతాల వారీగా డబ్బులు ఓటర్లకు చేర్చే కార్యక్రమం చేపడుతున్నారు. డబ్బు ఓటరు చేరుతుందా లేదా అన్న క్రాస్ వెరిఫికేషన్ సైతం నడుస్తోంది. మొత్తంగా ప్రలోభాల పర్వం మొదలైంది.

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

ఆదుకుంటామని భరోసా ఇచ్చి దానిని తుంగలో తొక్కారన్నారు. వైసిపి అలా కాదని అమలు చేసే హామీలనే వాగ్దానం చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలోనే రూ.3వేల పింఛన్ పెంచామన్నారు. సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందించామన్నారు. భావితరాల భవిష్యత్తు, పేదల కుటుంబాలు సర్వనాశనం కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. అభివృద్ధి కావాలంటే వైసిపికి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటే దోచుకోవడం.. పంచుకోవడమేనని ఆరోపించారు. ఈ రకంగా దోచేసిన డబ్బులు చంద్రబాబుతో చాలా ఉన్నాయన్నారు. ఈ డబ్బులతో ఓటుకు రెండు వేలు పంచేందుకు కూడా సిద్ధమయ్యారన్నారు. ఆయన పంచే డబ్బులు తీసుకుని మీకు మంచి చేసే వైసిపికి ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. 175 అసెంబ్లీ స్థానాలకు 175, 25 పార్లమెంటు స్థానాలు అన్నింటిలోనూ వైసిపిని గెలిపించాలని కోరారు. ఇక్కడ బటన్ నొక్కితే ఢిల్లీకి వినిపించాలని చెప్పారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మొద్దని చెప్పారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోమారు జగన్ ముఖ్యమంత్రి కావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ ఒక సారి ఆలోచించి ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ, నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు, తిప్పేస్వామి, గొల్ల సూరి, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి:ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఓటు హక్కు ఎంతో విలువైందని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. ఎస్పీ గురువారం తన కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాల యంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరును పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియో గించుకోవాలన్నారు. ఎస్పీ వెంట సైబర్ సెల్ సిఐ హేమంత్ కుమార్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

ధర్మవరంలో సిఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పోలీసు కవాతు

ధర్మవరంలో పోలీసు కవాతు

ధర్మవరం టౌన్ : సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పోలీసులు, బిఎస్ఎఫ్ సిబ్బంది గురువారం సాయంత్రం పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించారు. స్థానిక కాలేజీ సర్కిల్ నుంచి కళాజ్యోతి, ఎన్టీఆర్, అంజుమన్ సర్కిల్, తేరుబజారు, కదిరిగేట్ మీదుగా సాగింది. ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా భరోసా ఇచ్చేందుకు కవాతు చేపట్టినట్టు సిఐ తెలిపారు. ప్రజలు ఈ నెల 13వ తేదీ నచ్చిన నాయకుడికి నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అగళి

మండలంలోని ఆలూడి గ్రామంలో లైన్‌మెన్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్(38) గురువారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు వేయడానికి వెళ్లి షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాలు.. శ్రీనివాస్ ఆలూడి పంచాయతీలో లైన్‌మెన్ మంజునాథ్‌కు అసిస్టెంట్‌గా దిన కూలీకి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఉదయం 8:30 గంటల సమయంలో లైన్‌మెన్‌కు తోడుగా ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు వేయడానికి వెళ్లిన శ్రీని వాస్ షాక్‌కు గురై విద్యుత్ స్తంభంపైనే మృతిచెందాడు. గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ ఎఇ చాంద్‌బాషా, లైన్ ఇన్‌స్పెక్టర్ వసంతకుమార్, ఎస్ఐ వీరేష్, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని స్తంభంపై వేలాడుతున్న మృతదేహాన్ని కిందకు దింపి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్‌కు భార్య ఉమాదేవి, ముగ్గురు కొడుకులు ఉన్నారు. అతడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని గ్రామస్తులు కోరారు. ఎఇ, లైన్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మృతి

ధర్మవరం టౌన్ : ధర్మవరం మున్సిపాలిటీ మాజీ వైస్‌ఛైర్మన్ గవ్వలబాబు(41) గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈయన టిడిపి హయాంలో రెండున్నరేళ్లు మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా కొనసాగారు. ఆ తర్వాత 2019లో వైసిపిలో చేరారు. ఈయన మృతి విషయం తెలుసుకున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఆయన ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుం బసభ్యులను పరామర్శించారు. పట్టణ ప్రము ఖులు గవ్వల బాబు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. అతడికి భార్య నేత్రావతి, కుమారుడు చందన్‌బాబు, కుమార్తె నమిత ఉన్నారు.

గవ్వల బాబు(ఫైల్‌ఫొటో)

ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న వైసిపి నాయకులు

జోరుగా వైసిపి ప్రచారం

సోమందేపల్లి : మండలంలోని జూలుకుంట గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి సోమశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలిపారు. చంద్రబాబు మేనిఫెస్టో అబద్ధాల పుట్టని అని వారిని నమ్మొద్దని సూచించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్‌ను, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు.

15	Not applicable	Cr.No. 73/2021 of Kadiri Town P.S. 14-03-2021	Crime Stage	Sec.188, 143, 153-A r/w 149 of IPC. Disobedience to order duly promulgated by public servant; Being member of unlawful assembly; Promoting enmity between two groups; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
16	Not applicable	Cr.No. 72/2021 of Kadiri Town PS. 10-03-2021	Crime Stage	Sec.143 r/s 149 of IPC. Being member of unlawful assembly; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
17	Not applicable	Cr.No. 211/2019 of Kadiri Town P.S. 30-08-2019	Crime Stage	Sec.147, 186, 341 r/w 149 of IPC and Sec.32 of Police Act, 1861. Punishment for rioting; obstructing public servant in discharging of public functions; punishment for wrongful resistant; every member of unlawful assembly guilty of offence'committed in prosecution of common object; and someone doesn't follow the rules.
18	Not applicable	Cr.No. 70/2019 of Kadiri Town P.S.	Crime Stage	Sec.188 of IPC. Disobedience to order duly promulgated by public Servant.
19	AJFCM Court, Kadiri	Cr.No. 38/2019 of Kadiri Rural P.S.	Examination stage	Sec.285, 435,188 "r/w 34 of IPC. Negligent conduct with respect to fire or combustible matter; mischief by fire or explosive substance with intent to cause damage to amount of one or ten rupees; Disobedience to order duly promulgated by public servant; Act done by several persons in furtherance of common Intention.
20	Not applicabl	Cr.No. 57/2018 of Kadiri Town P.S.	Crime Stage	Sec.323, 506 r/w 34 of IPC. Punishment for voluntarily causing hurt; Punishment for criminal intimidation; Act done by several persons In furtherance of common Intention.
21	AJFCM Court, Kadiri	Cr.No. 120/2018 of Kadiri Town P.S.	Crime Stage	Sec.500, 506, 109 r/w 34 of IPC and Sec.156 (3) of Cr.P.C. Punishment for defamation; Punishment for criminal intimidation; punishment of abetment if the Act abetted is committed in consequence and where no express provision is made for its punishment; and any magistrate empowered u/Sec.190 may order such an investigation as above mentioned.

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	The candidate Convicted on 31-05-2016 in C.C.No.2/2003 on the file of the Principal Special Judge for CBI Cases, Hyderabad. The candidate filed CRL.A.No.454/2016 on the file of the Hon'ble High Court of Telangana is filed and	Sec.120-B, 419, 420, 467, 468 and 471 of I.P.C. Sentenced to undergo R.I. for 5 years and fine of Rs.1,00,000/-; R.I. for 3 Years and fine of Rs.50,000/-; R.I. for 5 Years and fine of Rs.1,00,000/-; R.I. for 7 years and fine of Rs.5,00,000/-; R.I. for 7 years and fine of	The candidate filed CRL.A.No.454/2016 on the file of the Hon'ble High Court of Telangana is filed and the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.31-05-2016 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.2/2003 and

తరువాయి 5లో..

	the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.31-05-2016 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.2/2003 and acquitted the charges framed against the candidate.	Rs.5,00,000/- and R.I. for 3 years and fine of Rs.50,000/- respectively.	acquitted the charges framed against the candidate.
2	The candidate convicted on 15-11-2017 in C.C.No.33/2007 on the file of the Principal Special Judge for CBI Cases, Hyderabad. The candidate filed CRL.A.No.1382/2017 on the file of the Hon'ble High Court of Telangana is filed and the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.15-11-2017 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.33/2007 and acquitted the charges framed against the candidate.	Sec.120-B, 420, 420 r/w 511, 471, 471 r/w 511 of I.P.C. Sentenced to undergo R.I. for 3 years and fine of Rs.10,000/-; R.I. for 3 Years and fine of Rs.50,000/-; R.I. for 1 Year each and fine of Rs.25,000/-; R.I. for 5 years and fine of Rs.2,00,000/-; R.I. for 2 years and fine of Rs.1,00,000/- respectively.	The candidate filed CRL.A.No.1382/2017 on the file of the Hon'ble High Court of Telangana is filed and the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.15-11-2017 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.33/2007 and acquitted the charges framed against the candidate.
1	Not applicable	Not applicable	Not applicable

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspapers shall be published in font size of atleast 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.

5, The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Forma C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned. (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

Sd/-
KANDIKUNTA VENKATA PRASAD,
161-KADIRI Assembly Constituency,

రోడ్డు ప్రమాదంలో జింక మృతి

మడకశిర : మండలంలోని పెనుకొండ రోడ్డులోని రంగాపురం గేట్ వద్ద గుర్తు తెలియని లారీ వాహనం గురువారం ఓ జింక మృతి చెందింది. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే తరచూ వన్యప్రాణులు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వన్యప్రాణులకు అడవిలో తాగునీరు, తదితర ఏర్పాట్లు చేయకపోవడంతోనే అవి రోడ్డుపైకి వచ్చి ఇలా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

పంచాయతీ కార్యదర్శి నుంచి

సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక

గుడిపల్లి సచివాలయ ఉద్యోగి వాసంతి ఘనత

ప్రజాశక్తి-సోమందేపల్లి

గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న వాసంతి దేశవ్యాప్తంగా నిర్వహించే యుపిఎస్‌సి ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.. వివరాలు.. మండలంలోని గుడిపల్లి గ్రామ సచివాలయంలో నాగినేనిచెరువు గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వాసంతి ఇటీవల వెలువడిన సివిల్ సర్వీసెస్(యుపిఎస్‌సి)ఫలితాల్లో ప్రతిభ చాటింది. దేశవ్యాప్తంగా 147 మంది ఎంపిక కాగా ఆమె 50వ ర్యాంకు సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్‌కు ఎంపిక కావడం గమనార్హం. ఈమె 2019లో గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై రెండేళ్లుగా నాగినేనిచెరువు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె సొంతూరు గోరంట్ల మండలంలోని గౌనువారిపల్లి. తండ్రి గోవిందరెడ్డి పెనుకొండ మండలంలోని కురువాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తల్లి ఉషారాణి గృహిణి. సోదరుడు హరి ఎంబిబిఎస్ పూర్తి చేసి పిజిలో సివిల్ సర్జన్ అభ్యసిస్తున్నారు. ఈమె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించారు. గుడిపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన అనిల్‌కుమార్ గతేడాది గ్రూప్-1కు ఎంపికై ఉన్నత ఉద్యోగం సాధించారు. నేడు ఇదే సచివాలయంలో పని చేస్తున్న వాసంతి అత్యుత్తమ ఉద్యోగానికి ఎంపిక కావడంతో గ్రామస్తులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ అధ్యాపకుల వినూత్న ప్రచారం

ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఖాదర్‌వలి, సిబ్బంది ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి గురువారం సోమందేపల్లి ప్రధాన వీధుల్లో వినూత్నరీతిలో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో ఎటువంటి డొనేషన్లు, ఫీజులు లేవు.. మీ పిల్లలను చేర్చండి.. అంటూ ఫ్లెక్సీ పట్టుకుని వారపు సంతలో ప్రదర్శన నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అనుసంధానంగా ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలను కేటాయించిందని, 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఎంపిసి గ్రూపులో 40 సీట్లు, సీఈసీ గ్రూపులో 40 సీట్లు పరిమితంగా ఉన్నాయని తెలిపారు. ప్రయివేట్ కళాశాలలో రూ. లక్షలు డొనేషన్లు కట్టి మోసపోవద్దని, ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

జీవిత బీమాతో భరోసా

ఎల్ఐసి నూతన మేనేజర్ లక్ష్మణ్ నాయక్

ప్రజాశక్తి-రాయదుర్గం

కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ జీవిత బీమా పాలసీ అందించి తద్వారా ఆ కుటుంబానికి భరోసా కల్పిద్దామని స్థానిక జీవిత బీమా సంస్థ శాఖ నూతన మేనేజర్ జె.లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. పట్టణం లోని ఎల్ఐసి శాఖ నూతన సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా గురువారం జె.లక్ష్మణ్‌నాయక్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విశ్వనాథ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఆఫీసర్లు, డెవలప్మెంట్ ఆఫీ సర్లు, కార్యాలయ సిబ్బంది, ఏజెంట్ల సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిబ్బంది, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్ల సహకారంతో బ్రాంచ్ లక్ష్యం పూర్తి చేస్తామని తెలిపారు. పాలసీదారులకు సకాలంలో సేవలు అందించి బ్రాంచ్ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. కార్యక్రమంలో ఆఫీసర్లు సతీష్, ప్రమీల, పద్మావతి, రోజావతి, డెవల ప్మెంట్ ఆఫీసర్లు రవికుమార్, శ్రీనివాసులు, నరేష్, బ్రహ్మసాయి, ఏజెంట్స్ యూనియన్ నాయకులు ఎం.రామాంజనేయులు, వెంకటేశులు, బ్రహ్మానంద, డివిజన్ నాయకులు రామచంద్రరావు, మల్లారెడ్డి, తిప్పేస్వామి, జయప్రకాష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, మల్లికార్జున, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన మేనేజర్ లక్ష్మణ్‌నాయక్‌కు పూలబొకే ఇచ్చి అభినందనలు తెలుపుతున్న ఏజెంట్లు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

ముస్లిములకు ద్రోహం చేసింది వైసిపినే..

మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు ద్రోహం చేసింది వైసిపి ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ మండిపడ్డారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2019-24 మధ్యకాలంలో వైసిపి బిజెపితో అంటకాగుతూ పార్లమెంటులో సిఎఎ, త్రిపుల్ తలాక్, ఉత్తరాఖండ్, తదితర అంశాలపై చట్టం తీసుకొచ్చేందుకు సహకరించిందన్నారు. సిఎం జగన్ తనపై ఉన్న 32 కేసుల నుంచి రక్షణ పొందేందుకు బిజెపితో అనైతిక పొత్తు నడిపార న్నారు. రాష్ట్రాన్ని రూ. 13.5 లక్షల కోట్ల అప్పులో ముంచిన జగన్ సిఎం పదవి నుంచి వైదొలిగే సమయం ఆసన్నమైందన్నారు. ఎపిలో కూటమి అధికారంలోకి రాబోతుందన్నారు. 2014లో చంద్రబాబు ఎన్‌డిఎ కూటమిలో ఉండి 4 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కృషి చేయగా జగన్ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్లు సాధించేందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. రాష్ట్రంలో ముస్లింలు సిఎఎ పట్ల భయపడాల్సిన అవసరం లేదని, ఇది కేవలం పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌కు సంబంధించిన అంశం అన్నారు. ప్రజలు జనన ధ్రువీకరణ పత్రం, పౌరసత్వం సర్టిఫికెట్లు చూపాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే సుప్రీంకోర్టులో పోరాడి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా సాధిస్తుందని, ఒకవేళ రానిపక్షంలో తిరిగి చట్టం తీసుకొచ్చి వాటి అమలుకు కృషి చేస్తుందన్నారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వైసిపి ప్రభుత్వం మైనార్టీ రుణాలు, విదేశీ విద్య, దుల్హన్ పథకం, వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ లాంటి ముస్లిం సంక్షేమ చర్యలు చేపట్టలేదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయదుర్గం ఎమ్మెల్యేగా కాలవ శ్రీనివాసులును, ఎంపిగా అంబికా లక్ష్మీనారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం మైనారిటీలను కోరారు. ఆయనతో పాటు మహబూబ్ బాషా, నాగరాజు, ఇనాయత్‌బాషా, షబ్బీర్, సనావుల్లా, జమీల్‌ఖాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కర్నాటక నేత రాజన్న, తదితరులు

కాంగ్రెస్‌కు మద్దతుగా కర్నాటక నేతల ప్రచారం

ప్రజాశక్తి-మడకశిర

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని కర్నాటకకు చెందిన ఆ పార్టీ నాయకులు రాజన్న తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం ఆయన మండలంలోని మనూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో మంత్రిగా ప్రస్తుత సిడబ్ల్యుసి మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే ఎమ్మెల్యేగా కె.సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని చెరువులను హంద్రీనీవా కాలువ ద్వారా నింపుతారని, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు ఇస్తారన్నారు. కార్యక్రమంలో అభ్యర్థి సుధాకర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భయపరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

11న కర్నాటక డిప్యూటీ సిఎం రాక

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శనివారం కర్నాటక డిప్యూటీ సిఎం డికె.శివకుమార్ నియోజకవర్గంలో పర్యటిస్తారని మండల కన్వీనర్లు గౌడప్ప, లోకేష్, మందలపల్లి నాగరాజు, గురుమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాస్ తెలిపారు. కర్నాటకను ఆనుకొని ఉన్న మడకశిర నియోజకవర్గంలో ఎక్కువ మంది వక్కలిగ సామాజిక వర్గం ప్రజలు ఉండటం, డికె.శివకుమార్ కూడా ఒక్కలిగ కులానికి చెందిన వారు కావడంతో ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఆయన మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్, హిందూపురం ఎంపీ అభ్యర్థి షాహిన్ గెలుపు కోసం రొళ్లలో పర్యటిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో జోష్ పెరిగింది.

ఆరుగురు వాలంటీర్లు రాజీనామా

రాయదుర్గం రూరల్ : మండలంలోని 74-ఉడేగోళం సచివాలయంలో పని చేస్తున్న ఆరుగు వాలంటీర్లు గురువారం రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ అల్లాబకష్ తెలిపారు. రాజీనామా చేసిన వారిలో శిల్ప, మల్లికార్జున, తిప్పేస్వామి, మల్లమ్మ, శ్రీకాంత్, మంజు ఉన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

లేపాక్షి : మండలంలోని కంచి సముద్రం రాష్ట్ర సరిహద్దు వద్ద ఎస్ఐ గోపి, సిబ్బంది దాడులు నిర్వహించి కల్లూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి 576 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎఫ్ఎస్‌టి బృందం దాడులు చేసి కుర్లపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి 226 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులను ఆదుకుంటాం : రాజు

ప్రజాశక్తి-మడకశిర

రోడ్ షోలో మాట్లాడుతున్న నారా రోహిత్, పక్కన అభ్యర్థి ఎంఎస్.రాజు

టిడిపి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ, యువకులను ఆదుకుంటామని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు, సినీ నటుడు నారా రోహిత్ తెలిపారు. వారు గురువారం హాస్య నటుడు రఘుతో కలిసి గురువారం కియా అనుబంధ పరిశ్రమల బస్సులో ప్రయాణిస్తున్న యువతీ, యువకులను కలిసి మే 13వ తేదీ పోలింగ్ రోజున సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజును, ఎంపీగా బికె.పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాని అభ్యర్థించారు. అలాగే పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో యువతతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో వారు పాల్గొన్నారు. అభ్యర్థి రాజు మాట్లాడుతూ చంద్రబాబు సిఎం కాగానే నియోజకవర్గానికి అనేక పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, భక్తర్, సురేష్, మారుతిరెడ్డి పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి : సినీ నటుడు నారా రోహిత్

టిడిపి హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని సినీ నటుడు నారా రోహిత్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కమెడియన్ రఘు, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజుతో కలిసి రొళ్లలో రోడ్ షో నిర్వహించారు. నారా రోహిత్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, తిరిగి అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాసమూర్తి, పాండురంగప్ప, రవిభూషణ్, ఈరన్న, భరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరంలో నేడు నారా రోహిత్ రోడ్‌షో

ధర్మవరం టౌన్ : నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్‌కు మద్దతుగా శుక్రవారం సాయంత్రం పట్టణంలో సినీ నటుడు నారా రోహిత్ రోడ్ షో ఉంటుందని కూటమి నాయకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10, 11, 12 వార్డుల్లో కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు.

Format C-1
Declaration about criminal cases

(As per the Judgment date 25th September 2018 of Hon'ble Supreme court in WP (Civil) No: 536 of 2011 (Public Interest Foundation and others Vs. Union of India and another.)

Name and address of the candidate :**MADHUSUDHAN REDDY YELLAREDDY-GARI @Y. MADHUSUDHANA REDDY ,**
Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **APLA-2024**
Name of Constituency : **149-URAVAKONDA ASSEMBLY CONSTITUENCY**

I, MADHUSUDHAN REDDY YELLAREDDYGARI @ Y. MADHUSUDHANA REDDY, S/o. Late Narayana Reddy Yellareddigari, aged 63 years, a candidate for the above mentioned elections, declare for Public information the details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No & Date	Status of Case's	Section(s) of Acts concerned brief description of offence(s)
1	Addl. Junior Civil Judge, Uravakonda	CC: 1376/2022 in Cr.No. 207/2019 of Uravakonda PS, Dt.29.08.2019	Pending Summons to Accused	For the alleged offences U/s. 447, 506, 109 r/w. 34 of IPC.
2	Hon'ble II Addl. JCJ-cum-X Addl. Metropolital Magistrate, Kukatpally, R.R. District, Telangana	STC-NI: 588/2022	Pending Summons to Accused	For the alleged offences U/s. 138 of NI Act
3	Hon'ble II Addl. JCJ-cum-X Addl. Metropolital Magistrate, Kukatpally, R.R. District, Telangana	C.C. No.6173/2022	Pending Summons to Accused	For the alleged offences U/s. 120b, 406, 420, 465 of IPC.

(B) Details about cases of convention for criminal offences

1	NIL	NIL	NIL

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/-MADHUSUDHAN REDDY YELLAREDDYGARI
@ Y. MADHUSUDHANA REDDY,
INDIAN NATIONAL CONGRESS PARTY CONTESTING CANDIDATE
149-URAVAKONDA ASSEMBLY CONSTITUENCY

శ్రావణిశ్రీని గెలిపించాలి

తెలుగు తమ్ముళ్ల విస్తృత ప్రచారం

శింగనమల మండలం పెరవలిలో ఓటర్లను అభ్యర్థిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు చిదానందనాయుడు, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, యువనేత రాము పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పెరవలి, సోదనపల్లి, ఈస్టు నరసాపురం గ్రామాల్లో టిడిపి నాయకులు వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. కావున ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, శ్రావణశ్రీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పేట శివారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చితంబరిదొర, అట్టే రామాంజనేయులు, శ్రీనివాసులు, ఓబులేష్, చిన్న చౌడప్ప, కంబయ్య, కొట్టాల సురేష్, పోకూరి శ్రీనివాసులు, మురళి, జగ, పెద్దన్న, బాలకుల్లాయప్ప, ఉమ్మడి ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని మసీదుకట్టలో టిడిపి నాయకులు ఆలం వెంకటనరసానాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రతాప్‌చౌదరి, ఆలం నాగార్జుననాయుడు, తెలుగు యువత చంద్రబాబు, హుస్సేన్‌పీరా, బాలనాగి, నరేష్, మహేష్‌నాయుడు, కార్తీక్, శ్రీధర్, టీవీలు రామానాయుడు, బ్రహ్మ, ఆటో లోక, మురళీ, నడిమింటి రాము, తలారి హరీష్, వడ్డే మహేష్, తలారి మహేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో టిడిపి నాయకులు రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ 6 పథకాలను వివరించారు. కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందు, వెంకట నారాయణరెడ్డి, దస్తగిరి, వెంకటరామిరెడ్డి, తీర్థమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలి

ఎం.వీరాంజనేయులు

ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

ప్రజలకు ఎంతో మేలు చేసిన సీఎం జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని ఎ.కొండాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవరెడ్డి, మడుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, రమణ, సుధాకర్‌రెడ్డి, నాగముని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటేయండి : తోపుదుర్తి శైలజారెడ్డి

హోటల్ నిర్వాహకురాలిని ఓటరును అభ్యర్థిస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

ఆత్మకూరు : వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను చూసి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని తోపుదుర్తి శైలజారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రాప్తాడు మండల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

గుత్తి : పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో ఉన్న రైల్వే వంతెన కింద అక్రమంగా ఉంచిన మద్యం బాటిళ్లను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్ఐ బి.నబిరసూల్ తెలిపిన సమాచారం మేరకు పక్కాగా అందిన సమాచారం మేరక పట్టణానికి చెందిన చిరంజీవి అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో అరెస్టు చేసి 47 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపార. నిందితున్ని కోర్టు హాజరపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

Format C-1

Declaration about criminal cases

{As per the Judgment date 25th September 2018 of Hon'ble Supreme court in WP (Civil) No: 536 of 2011 (Public Interest Foundation and others Vs. Union of India and another}

Name and address of the Candidate : **Sri DUDDUKUNTA SREEDHAR REDDY 18-157-A1, Nallasingaiahgari Palli, Reddi Palli, Nallamada (M), Sri Satya Sai District 515501**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **2024, GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH STATE**

Name of Constituency : **159, PUTTAPARTHI ASSEMBLY CONSTITUENCY**

I DUDDUKUNTA SREEDHAR REDDY, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SL. No.	Name of the Court	Case No. and Dated	Status of Case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	INVESTIGATION STAGE. YET TO BE FILED IN THE COURT.	CR.NO:22/2023 PUTTAPARTHI URBAN PS DT: 03.04.2023	CHARGES NOT FRAMED	SECTION 147, 148, 427, 506, 355 R/W 149 OF IPC
2	INVESTIGATION STAGE. YET TO BE FILED IN THE COURT.	CR.NO: 18/2023 PUTTAPARTHI URBAN PS Dt: 01.04.2023	CHARGES NOT FRAMED	SECTION: 147, 148, 188, 506 R/W 149 OF IPC SECTION: 7(1) OF CRIMINAL AMENDMENT ACT
3	ADL JCJ CUM XII MM COURT, KUKATPALLY, HYDERABAD	STC 790/2022 DT:19.09.2022	QUASH PETITION FILED IN HIGH COURT OF TELAN GANA WIDE CRLP NO.1684/ 2024. STAY PENDING	SECTION 200 CRPC R/W SECTION 138 OF NI ACT
4	ADL JCJ CUM XII MM COURT, KUKATPALLY, HYDERABAD	STC 1410/2022 DT:19.10.2022	QUASH PETITION FILED IN HIGH COURT OF TELAN-GANA WIDE CRLP NO.1682/2024. STAY PENDING	SECTION 200 CRPC R/W SECTION 138 OF NI ACT
5	FIRST CLASS MAGISTRATE, PATHANAMTHITTA KERALA	STC 337/2020 DT:13.02.2020	CHARGES NOT FRAMED	SECTION 200 CRPC R/W SECTION 138 OF NI ACT
6	CC: 338/2017 ADDITIONAL JUDICIAL FIRST CLASS MAJISTRATE, KADIRI	CR NO: 15/2017 O D CHERUVU POLICE STATION DT: 26.01.2017	CHARGES NOT FRAMED	SECTIONS: 188,143,341, R/W 149 OF IPC

(B) Details about cases of conviction for criminal offences:

SI. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
Nill	Nill	Nill	Nill

Sd/- DUDDUKUNTA SREEDHAR REDDY
159, PUTTAPARTHI ASSEMBLY CONSTITUENCY

రైతులకు సాగునీరు, యువతకు ఉపాధి..!

పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి నియోజకవర్గం ప్రజలు తనను గెలిపిస్తే రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందిస్తామని యువతకు పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పిస్తామని టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పల్లె సింధూరరెడ్డి ఎంటెక్ చేసి గోల్డ్ మెడలిస్ట్ సాధించారు. ఒక ఉన్నత కుటుంబంలో జన్మించి, మరో ఉన్నత కుటుంబానికి కోడలుగా వచ్చారు. గోల్డ్ మెడలిస్ట్ అయినప్పటికీ, ఒక గృహిణిగా, ఇద్దరు పిల్లలకు తల్లిగా, తన మామయ్య స్థాపించిన కళాశాలల పర్యవేక్షకురాలిగా ఉన్న సింధూర రెడ్డికి ఊహించని విధంగా టిడిపి టికెట్ రావడంతో రాజకీయ రంగంలోకి రావాల్సి వచ్చింది. రాజకీయాలకు కొత్త అయినా, ప్రచారంలో దూసుకు వెళుతోంది. తన మామయ్య పల్లె రఘునాథరెడ్డి, తన భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి సహకారంతో ముందుకెళుతోంది. ప్రచారంలో క్షణం తీరిక లేకుండా ఉన్న సింధూర రెడ్డి ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలను ప్రస్తావించారు.

ప్రశ్న : మీరు రాజకీయాలకు కొత్త కదా?ఎలా భావిస్తున్నారు.?

జవాబు : నాకు కొత్త అయినా మా మామయ్య పల్లె రఘునాథరెడ్డి 35 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. మంత్రిగా ఉన్నప్పుడే ఆ ఇంటి కోడలుగా ఉన్న నాకు రాజకీయాల పట్ల అవగాహన వచ్చింది. నియోజకవర్గ ప్రజలు నిత్యం తమ సమస్యలు పరిష్కారం కోసం ఇంటికి వచ్చేవారు. ఆ విధంగా తనకు కొంతవరకు రాజకీయ జీవితం అర్థం అయింది. గృహిణిగా, విద్యాసంస్థల పర్యవేక్షణ చూసుకుంటున్న నాకు ఊహించని విధంగా టిడిపి అధిష్టానం టికెట్ కేటాయించింది. ఇంత బరువు తాను మోయగలనా అని మొదట్లో అనిపించింది. అయితే మా మామయ్య తో పాటు తన భర్త సహకారంతో ఏదైనా సాధించగలనని నమ్మకం ఏర్పడింది.

పల్లె సింధూరరెడ్డి

ప్ర : ప్రచారంలో ప్రజల స్పందన ఎలా ఉంది? మీరేమనుకుంటున్నారు.?

జ : నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా, తమ సొంత ఆడబిడ్డలా నన్ను ఆదరిస్తున్నారు. వారి అభిమానం, ఆప్యాయత చూస్తుంటే ఇంత పెద్ద కుటుంబం నా వెనక ఉందా అని ఆశ్చర్యపడ్డాను. నియోజకవర్గంలో తన మామయ్యకు ఉన్న పలుకుబడి, గౌరవం ఏమిటో అర్థమైంది. పల్లె అనే పదమే ఒక బ్రాండ్‌గా మారింది. పల్లె రఘునాథరెడ్డి కోడలుగా నియోజకవర్గ ప్రజలు నాకు అంతే గౌరవం ఇస్తున్నారు. ఆ జనబలం చూసి నాలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ప్రచారంలో మంచి స్పందన వస్తోంది. తాను తప్పకుండా ఈ ఎన్నికలలో విజయం సాధిస్తానన్న నమ్మకం ఏర్పడింది.

ప్ర : మీరు గెలిస్తే నియోజకవర్గ అభివృద్ధి కి ఏం చేస్తారు.?

జ : ప్రచారంలో భాగంగా అన్ని గ్రామాలు తిరుగుతున్నాను. ఎక్కడ చూసినా రహదారులు గుంతల మయంగా కనిపిస్తున్నాయి. ఈ ఐదేళ్లలో వైసిపి పాలనలో కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. కొత్త రహదారులు ఎక్కడ కనిపించలేదు. టిడిపి హయాంలో వేసిన రహదారులు తప్ప నూతనంగా ఎక్కడ లేవు. రహదారులు నిర్మించడానికి కృషి చేస్తాను. ముఖ్యంగా నియోజకవర్గంలో సాగు, తాగు నీరు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను. నియోజకవర్గంలో 193 చెరువులకు ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి భూమి పూజ చేశారే తప్ప నిర్మాణం కాలేదు. ఆనాడు 193 చెరువులకు కృష్ణా జలాలతో నీరు నింపడానికి తన మామయ్య డిపిఆర్ తయారు చేయించారు. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో ఆ పని పూర్తి కాలేదు. ఎన్నికల ముందు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి భూమి పూజ చేశాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కూటమి అధికారంలోకి వస్తే ఆ పని పూర్తి చేసి సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాము. ఉపాధి లేక ఈ ప్రాంత యువత పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా కియోలాంటి పరిశ్రమ నెలకొల్పడానికి ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటాము. మహిళలకు కూడా వారిలో నైపుణ్య అభివృద్ధికి శిక్షణను ఇప్పించి కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తాం.

ప్ర : మీరు ఈ ఎన్నికలలో భారీ మెజార్టీని ఊహిస్తున్నారా.?

జ: మెజార్టీ గురించి ఎలా చెప్పగలను. అదంతా ఓటర్ల ఆశీర్వాదం, వారు ఇచ్చే తీర్పు బట్టి ఉంటుంది. మొత్తం మీద మెజార్టీతో పని లేకుండా తన విజయం ఖాయమనే విశ్వాసంతో ఉన్నాను.

రోడ్‌షోలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ

అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయం

నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా లేకుండా కషిచేస్తానని, అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని హిందూపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఎన్నికల ప్రచారంలో బాగంగా రూరల్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి పార్థ సారథితో కలిసి జెవిఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కురుబల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కటక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా పార్థ సారథిలను ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బాలయ్య అభిమానులు, కురుబలు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-హిందూపురం

హజ్ యాత్రికులకు పట్టణంలోని జిల్లా అసుపత్రిలో గురువారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాదికారి మంజువాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం, ధర్మవరం, కదిరి తదితర ప్రాంతాల నుండి హజ్ యాత్రకు బయలు దేరే సుమారు 169 మందికి వ్యాక్సినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విదేశీ ప్రయాణాల్లో వాతావరణ మార్పులుంటాయని, ఉష్ణోగ్రతలు నియంత్రించే విధంగా మన దినచర్యలు, ఆహార అలవాట్లు ఉండాలని అన్నారు. యాత్రకు వెళ్లే వారు ఎదుర్కోనే ఆరోగ్యసమస్యలకు నిత్యం వాడే మందులు వెంట ఉంచుకోవాలన్నారు. రోగ నిరోధకశక్తి పెంచే పళ్లు, ఆహారంతో పాటు నిద్ర, విశ్రాంతి, వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సుపరింటెండెంట్ లింగన్న, ఆర్ఎంఒ రుక్మిణమ్మ, పిపి యూనిట్ వైద్యాధికారులు శ్రీనివాస రెడ్డి, ఆనంద్ బాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తలుపుల

కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ గురువారం మండలం కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక నాయకుల ఆధ్వర్యంలో దాదాపు పదివేల మంది జనాభాతో నిర్వహించిన భారీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు.సూపర్ సిక్స్, సూపర్ ఎయిట్ అంటూ అమలుకు వీలుకాని మేనిఫెస్టో తీసుకొచ్చి మోసకారి మాటలు చెబుతున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌భాషా, సేవాదళ్ జోనల్ ఇన్‌ఛార్జి డీకే బాబు, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేంద్రరెడ్డి, కుర్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైసిసి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ కు మద్దతుగా కదిరి రూరల్ కుమ్మరవండ్లపల్లి లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదినారాయణ, సర్పంచి మణికంఠ, బత్తల వెంకటరమణ, బాబు, శ్రీకాంత్, మహబూబ్, బాలాజీ, శ్రావణ్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నల్లచెరువు మండలం బలేపల్లి తండాలో బత్తల వెంకటరమణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రావి రెడ్డి, హైటెక్ రమణ, సుధాకర్ రెడ్డి, నరసింహ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షోలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

పత్రికా ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఈనెల 12, 13వ తేదీల్లో పత్రికా ప్రకటనలపై అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల అయింది. పోలింగ్ కు ముందు రోజు, పోలింగ్ రోజు ఇచ్చే ప్రకటనలకు రెండు రోజులు ముందుగా ఎంసిఎంసి ధ్రువీకరణ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అలాగే పత్రిక యాజమాన్యాలు కూడా ఎంసిఎంసి ముందస్తు అనుమతులు లేకుండా తమ పత్రికలలో రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని సూచించారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ముదిగుబ్బ : మండలంలోని మలక వేముల క్రాస్ లో జడ్పిటీసీ తిరుమల సేవే నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి వైసిపి పార్టీని గెలిపించాలని ఆపార్టీ నాయకులు ప్రజలను కోరారు సర్పంచి రమణ, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ రంజిత్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, సుబ్బా రెడ్డి, చంద్ర రెడ్డి , మస్తాన్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సాయి నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

కాంగ్రెస్ అభ్యర్థి ఇనాయతుల్లా

ప్రజాశక్తి-హిందూపురం

తనకు అవకాశం కల్పిస్తే హిందూపురం నియోజకవర్గాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలలో రోడ్‌షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఉన్న మండలాలతో పాటు హిందూపురం పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. చిలమత్తూరు మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

హోరా హోరీ పోరు.. గెలిచేది ఎవరు..?

'పురం'లో చతుర్ముఖ పోటీ
ప్రధాన పార్టీల్లో క్రాస్ ఓటింగ్ గుబులు
జంప్‌జిలానీలతో అయోమయం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలో మొత్తంగా 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టిడిపి తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ పోటీలో ఉండగా అధికార వైసిపి నుంచి దీపిక పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రముఖ సామాజిక సేవకులు, వ్యాపార వేత్త ఎంహెచ్ ఇనాయతుల్లా, ఓట్లను ప్రభావితం చేయగల సత్తా ఉన్న పరిపూర్ణానంద స్వామి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వీరితో పాటు మరో 9 మంది వివిధ పార్టీలతో పాటు స్వతంత్రులు కూడా బరిలో నిలిచారు. గత కొద్దిరోజులుగా టిడిపి, వైసిపి అభ్యర్థులు గ్రామాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో రోజుకో పార్టీ మారుతున్న వారితో ప్రధానపార్టీల అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. ఎలాగైన హ్యాట్రిక్ కొట్టాలని సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రచారం చేస్తుండగా ఇతనికి మద్దతుగా అతని కుటుంబ సభ్యులు సైతం ప్రచారం చేస్తున్నారు. వీరితో పాటు గతంలో హిందూపురం నియోజక వర్గానికి వైసిపి ఇన్‌ఛార్జిగా ఉండి ఇటీవల టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సైతం ఇక్కడ టిడిపి తరపున ప్రచారం చేశారు. ఇక అధికార వైసిపి ఏలాగైన 40 సంవత్సరాల చరిత్రను తిరగ రాసి, టిడిపికి కంచుకోటగా ఉన్నా హిందూపురంలో వైసిపి జెండా ఎగరవేయాలన్న నిశ్చయంతో ప్రచారాన్ని కొనసాగిస్తోంది. సంక్షేమ పథకాలు, అభివృద్ధిపైనే ఆశలు పెట్టుకుని ముందుకు సాగుతున్నారు.

ఇక బాలకృష్ణ తాను 2014-2019 మధ్యలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని, దీంతో పాటు ఆ సమయంలో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను అందరికి అందించామని చెబుతు ప్రచారం చేస్తున్నారు. అయితే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తున్న బిజెపితో టిడిపి, జనసేన కూటమి చేతులు కలపడం, వైసిపి కూడా తొొత్తుగా వ్యవహించడంతో ఓటర్లు ఆలోచనలో పడ్డారు. వీరందరూ ఇండియా వేదిక బలపరుస్తున్న కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి ఇనాయతుల్లాతో పాటు వేదిక నాయకులు నమ్మకంతో ఉన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలును అమలు చేయకపోవడం, జగన్ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం వలన ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న తనకు ఓటింగ్ పెరుగుతుందని ఇనాయతుల్లా భావిస్తున్నారు. ఈ ముగ్గురితో పాటు మరో బలమైన వ్యక్తిగా స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి నిలిచారు. తనను నియోజక వర్గ ప్రజలు ఆదరిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధం లేకుండా ప్రతి ఇంటికి రూ.1లక్ష లబ్ధి చేకూరుస్తానని, దీంతో పాటు సప్తపది, నవ సంకల్పాలతో హిందూపురం నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. మూడు ప్రధాన పార్టీలతో పాటు ఒక స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండడంతో హిందూపురంలో చతుర్ముఖ పోటీ నెలకొంది. ఇక టిడిపి బిజెపితో పొత్తు ఉండడంతో ఈ సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మైనార్టీలు బాలకృష్ణకు మద్దతు పలుకుతారా లేదా అన్నది ప్రశ్నగా మారింది. దీంతో పాటు పరిపూర్ణానంద స్వామి ఎక్కువ ఓట్లు ప్రభావితం చేస్తే బాలయ్యకు ఓటమి తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక అధికార వైసిపిలో గతంలో గ్రూపులు ఉండేవి. ఇప్పుడు అందరు కలిసి పని చేస్తున్నారు. దీంతో పాటు అభ్యర్థి కురుబ సామాజిక వర్గానికి చెందడం, మైనార్టీలు అందరు ఆమెకు మద్దతు ఇవ్వడంతో పాటు పార్లమెంట్ స్థానాన్ని వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బోయ శాంతమ్మ ఇవ్వడంతో తప్పకుండా గెలుస్తామన్న ధీమాలో వైసిపి అభ్యర్థులు ఉన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ సారి జరిగే ఎన్నికల్లో మైనార్టీ, వాల్మీకి సామాజిక వర్గంలో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థికి మైనార్టీల ఓట్లతో పాటు సాంప్రదాయ ఓటింగ్, వామపక్షాల ఓట్ల బలంతో పాటు ప్రజల్లో వస్తున్న మార్పు కారణంగా ఓట్లు అధికంగా పడే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ ఓట్లు వైసిపి, టిడిపిపై ఎంతటి ప్రభావం చూపుతాయోనని ఆయా పార్టీల నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలో సామాజిక సమీకరణలు బేరీజు వేసుకుని ముందుకు సాగుతున్నారు. బహిరంగ సభల్లో పార్టీలను గెలిపించాలని చెబుతున్నా, వ్యక్తిగతంగా కలిసి మాట్లాడుతున్న సమయంలో ఎంఎల్ఎ ఓటు తనకు వేసి, ఎంపీ ఓటు మీ ఇష్టం అన్నట్లు ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. అటు ఒకటి, ఇటు ఒకటి ఓటు వేస్తే క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచుతుందోననే భయం అభ్యర్థులను వెంటాడుతోంది.

చంద్రబాబు హయాంలోనే మహిళాభివృద్ధి : కందికుంట

మైనార్టీల ఆత్మీయ సదస్సులో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి టౌన్

చంద్రబాబు హయాంలోనే మహిళాభివృద్ధి సాధ్యమైందని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. గురువారం కదిరి పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో మహిళలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తిగా ఎదగాలన్నదే చంద్రబాబు లక్ష్యమని అందులో భాగంగా మహిళా శక్తి పేరుతో మహిళలకు ఆరు పథకాలు ప్రారంభించబోతున్నారని చెప్పారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని చెప్పారు. మహిళలను ఆర్థికంగా అభివద్ధి చేయాలని ఉద్దేశంతో ఖర్చు తగ్గించి కుటుంబాల ఆదాయం పెంచాలనే సంకల్పంతో చంద్రబాబు పనిచేస్తారన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సావిత్రమ్మ, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, గంగరత్నమ్మ, మహిళా నాయకురాళ్లతదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసా : రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావటానికి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఆకాశ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కందికుంట మాట్లాడుతూ జాబు రావాలంటే జగనన్న పోవాలన్న వినాదంతో యువత ఐకమత్యంతో బాధ్యతగా ముందుకు వస్తున్నారని అన్నారు. నేటి యువత జీవనోపాధి లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కదిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ఆర్థిక వనరులను తేవడమే కాకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించి కుటుంబ సభ్యులందరికీ కలిసి సొంత గ్రామాలలోనే నివసించడానికి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ బాబా ఫక్రుద్దీన్, రాజశేఖర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారం : మైనార్టీల కోసం టిడిపి చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం పట్టణంలో పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ కు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలన్నీ అసత్యాలే.. : కేతిరెడ్డి

ప్రజాశక్తి - బత్తలపల్లి

టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అపద్దాలకోరు అని ధర్మవరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమ ర్శించారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలో వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, ఎంపిటీసీ సభ్యులు కోటి నరేష్ కుమార్, సర్పంచులు అక్కిం కాకమ్మ, జయచంద్రారెడ్డి, బండి వీరనారప్ప, చల్లా క్రిష్ణాతోపాటు మండల నాయకులతో కలిసి కేతిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడే జగనన్నకు.. మాయమాటలతో మభ్యపెట్టే బాబుకు చాలా వ్యత్యాసం ఉందని అన్నారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి సచివాలయం కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని 14,18,19, 20 వార్డుల్లో గురువారం సాయంత్రం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాలుగు వార్డుల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కేతిరెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గజ్జల శివ, 18వవార్డు ఇన్‌ఛార్జి కాళంగి శ్రీనివాసులు, 19వవార్డు కేశగాళ్ళ రామలక్ష్మి, ఇన్‌ఛార్జి కృష్ణమూర్తి, 20వవార్డు కౌన్సిలర్ లింగం నిర్మల, వార్డు ఇన్‌ఛార్జి ఉడుముల రాము, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, బీరే ఎర్రిస్వామి, గుర్రం రాజా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి రోడ్‌షోలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తదితరులు

ఓటు అభ్యర్థిస్తున్న పల్లె సింధూరరెడ్డి

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బుధవారం వైసీపీ నాయకులు చేసిన ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకున్న యువకులతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి భరోసా కల్పించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలోని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కందికుంట వెంకటప్రసాద్‌కు ఓటువేయాలని కందికుంట యశోదా దేవి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె గురువారం కదిరి పట్టణంలోని 6,8 వార్డుల్లో పర్యటించారు. సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ :తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రెండూ రెండు కళ్లు లాంటివని టిడిపి పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి భర్త పల్లె వెంకట కష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆయన గురువారం రాచువారి పల్లి ,కప్పల బండ ,పంచాయతీ పరిధిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తే ప్రజల నడ్డి విరగడం ఖాయమని హెచ్చరించారు. ప్రజా అభివృద్ధికి పాటుపడే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర, హిందూపురం పార్లమెంటు అభ్యర్థి పార్థసారధిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ :టీడీపీలోకి వైసీపీ నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ సమక్షంలో ధర్మవరం టీడీపీ కార్యాలయంలో 26వవార్డుకు చెందిన టీడీపీ నాయకుడు చీమల నాగరాజు, 10వ వార్డుకు చెందిన టీడీపీనాయకులు రామచంద్రల ఆధ్వర్యంలో 26, 10వ వార్డులకు చెందిన 40 మంది వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈనెల 13నజరిగే ఎన్నికలలో కమలం గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పరిటాలశ్రీరామ్ సూచించారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పుట్టపర్తి రూరల్ ఎస్ఐ కృష్ణమూర్తి కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వరంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోలీసులు పర్యటించారు. సమస్యాత్మక గ్రామాలలో నాగాలాండ్ కేంద్ర సాయుద బలగాలతో పర్యటించారు. అనంతరం ఆయా కాలనీలలో ప్రజలతో మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

మాదిగలు, మాదిగ ఉప కులాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని దండోరా ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ పేర్కొన్నారు. గురువారం ఆయన పుట్టపర్తిలో కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. అనంతరం పట్టణంలోని సాయి ఆరామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 29 శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ స్థానాలు ఉండగా అందులో వైసిపి కేవలం 10 సీట్లు మాత్రమే మాదిగలు కేటాయించి మిగిలినవన్నీ మాలలు కేటాయించడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు మాదిగలకు కేటాయించి తమకు న్యాయం చేసిందన్నారు. అందుకే తమ సంపూర్ణ మద్దతు తెలుగుదేశం పార్టీకి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ఎమ్మార్పిఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిసి. గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ప్రకాష్ మాదిగ

FORMAT C-1

(for Candidant to Publish in Newsoaoers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and Address of Candidate: **B.K.Parthasarathi, 8-61, R.Maruvapalli (V), Roddam (M)**

Name of Political Party : **TELUGU DESAM**

Name of Election : **General Election for House of the People 2024**

Name of Constituency : **20-HINDUPUR PARLIAMENT**

I, B.K.Parthasarathi a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SI. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM, Penukonda	Cr.No. 45/2024 26.03.2024	Charge sheet not filed	U/s 171 (E) of 188 IPC.On 26-03-2024 at12.30 p.m. to 3.00 p.m., I arranged food for thefollowers of TDP behind my house at Penukonda without permission and as such violated the M.C.C Rules.
2	JFCM, Madakasira	Cr. No. 271/2023 06.11.2023	Action Dropped	U/s 151 Cr.P.C. On 06-11-2023 at 7.00 p.m., I alongwith P.Pulla Rao and other TDP leaders are walking infront of Madakasira Police Station by giving slogans with regard to conduct Dharna against C.M. visit to Puttaparthi
3	JFCM, Dharmavaram	Cr. No. 247/2023 04.10.2023	Under Investigation	U/s 341, 188,r/w 149 IPC. On 04-10-2023 at 10.00 a.m., at Valmiki circle Kanaga napalli, I and 127 other TDP leaders & followers given slogans C.M down violating the Sec. 30 of Police Act.
4	Addl.J.C.J	Cr.No. 167/2023 27.09.2023	Investigated in CC.No. 1077/2023	U/s. 188,341,r/w 34 IPC. On 27-09-2023 at 6.00 p.m., I and other TDP leaders & followers conducted candle rally fromKamma Bhavan to NTR Statue Anantapuram against the arrest of N.Chandra Babu Naidu and obstructed the public violating the 30 Police Act
5	JFCM, Penukonda	Cr.No. 183/2023 16.09.2023	Under Investigation	U/s 188,341, r/w 34 IPC. On 16-09-2023 at 6.00 p.m., at NTR Circle, Penukonda I and 16 TDP leaders protested with Kagadas against the arrest of Ex CM N.Chandra Babu Naidu.
6	JFCM, Penukonda	Cr. No. 181/2023 11.09.2023	Under Investigation	U/s 188, 341 R/w 34 IPC. On 11-09-2023 at 10.45 a.m., on N.H.44 near SKDY Junction Penukonda I and TDP leaders and followers obstructed the Highway wrongfully against the arrest of N.Chandra Babu Naidu.
7	JFCM, Penukonda	Cr.No. 161/2023 09.09.2023	Case closed	U/s 151 of Cr.P.C. On 09-09-2023 at 7.00 am., at YSR Circle, Somandepalli I and 54 TDP leaders and members made dharna by protesting the arrest of former Chief Minister Nara Chandra babu Naidu garu and viol-ated the rules.
8	JFCM, Penukonda	Cr. No. 74/2023 18.03.2023	Investigated in C.C. No. 945/2023	Sec.188, 341, R/w.34 IPC &Sec.51(b) of Disaster Management Act 2005. On 18-03-2023 at at about 11.00 p.minfront of JNTU main gate Anantapuram I and otherTDP leaders protested Dharna with demand to give declaration to B.Rambhupal Reddy who got victory in MLC Elections violating 144 Cr.P.C and 30 Police Act.

9	JFCM, Dharmavaram	Cr.No. 224/2022 27.11.2022	Under Investigation	U/s 341,188,r/w 34. On 27-11-2022 at 12.00 noon. I and other TDP leaders satin-front of C.K.Palli PS restraining the public and raised slogans against local MLA and violated Sec. 30 of Police Act.IPC
10	JFCM, Dharmavaram	Cr.No. 97/2022 26.08.2022	Under Investigation	U/s 153 R/w 34 IPC.On 26-08-2022 at 10.30 a.m.,infront of Ramagiri P.S., I along with other TDP leaders provocated with intention to cause rioting and given slogans against C.M and local MLA.
11	JFCM, Penukonda	Cr.No. 48/2022 28.03.2022	Investigated in CC No. 748	U/s 341, 353, 506 R/w 34 IPC. On 28-03-2022 at about 1.00 p.m., at Roddam P.S. I and 10 other TDP leaders obstructed the Police persons from their duties.
12	JFCM, Penukonda	Cr. No. 305/2021 20.11.2021	Under Investigation	U/s 143, 341, 188, r/w 149 IPC.On 20-11-2021 at 11.00 a.m.,at Ambedkar Circle at Penukonda I and 16 other TDP leaders and followers formed into agroup violating the Sec.30 of Police Act and given slogans against state Govt. and burnt the effigy of CM.
13	JFCM, Penukonda	Cr. No. 301/2021 13.11.2021	Under Investigation	U/s 188, 171 R/w 34 IPC On 13-11-2021 myself and TDP leaders and followers participated in the Rally without taking permission in violation of model code of conduct in view of Mpl. Election Penukonda.
14	JFCM, Dharmavaram	Cr.No. 574/2021 13.09.20212	Awaiting CC Number	U/s 188,R/w 34 IPC and Sec 51 (b) of DM Act. On 13-09-2021 at Dharmava-ram myself other TDP Leaders are alleged that participated in rally in violation of orders U/Sec. 144 Cr.P.C& 30 Police Act& conditions of Covid-19 against cancellation of pension to the sympathis-ers of TDP

(B) Details about cases of conviction for criminal offences :

SI. No	Name of Court and Dates of Orders	Description of offence and Punishment imposed	Maximum Punishment imposed
1	I.Spl. Judl. First Class Magistrate for Railways, Guntakal. 28.07.2016	On 23-12-2010 myself, Palle Raghunatha Reddy, MLA Puttaparthy Varadapuram Suri Gen Secretary, TDP, Anantapur and Mahalakshmi SrinivasTown inchargeTDP, Anantapur have organised Rail Roko by sitting on Railway track near LC GateNo.128(a) KM No.212/5 before arriving the train engine No1618 Express entering into Anantapur Railway Station and climbed on Train Engine and caused detention of train for 25 minutes as protest against the then State Government to do justice to farmers.	Imposed Rupees 300/- U/s 147, 174(a)
2	I.Spl. Judl.First Class Magistrate for Railways, Guntakal. 28.07.2016	On 05-01-2010 the First Informant P.Hanuman tharay appa, A.S.I/RPF/HUP lodged a complaint stating that on 05-01-2010 at about 10-15 hrs while he was in Bandobust duty at Penukonda Railway Station the mob of 200 members of TDP, Congress and Praja Rajyam Party entered into Penukonda Railway Station raising slogans under the leadership of the opposite political party and made agitation by sitting on railway track by stopping the train No.0685express	Imposed fine of Rs.300/ Paid
3	I.Spl. Judl.First Class Magistrate for Railways, Guntakal. 28.07.2016	On 05-01-2010 at 12-40 hrs that a mob of 200 members under the leadership of various political parties entered into Penukonda RailwayStation without permission rais-ing slogans against Chandrasekhar,Telangana leader and demanded United Andhra Pradesh under the leadership of different and mentioned above various political par-ties.The agitators squatted on the rail track and stopped the train No.2628 Exp. And detained from 12-40 to 13-03 hrs caused detention about23 minutes	Imposed fine of Rs.300/ Paid.

అభివృద్ధి కావాలంటే టిడిపికి ఓటేయాలి

బుల్లితెరనటుల పిలుపు

ప్రచారానికి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందని బుల్లితెర నటులు పిలుపునిచ్చారు. టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో కార్తీకదీపం ఫేమ్ అర్చన, సీరియల్ నటులు భవానీ, విక్రమాదిత్యారెడ్డి రెండవరోజు గురువారం నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లితెరనటులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించాలన్నా.. యువతకు ఉద్యోగాలు రావాలన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఎంతో మంచి మనిషిగా గుర్తింపు ఉన్న దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపిస్తే... కచ్చితంగా అభివృద్ధి చేస్తారన్నారు. దగ్గుపాటి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మరో మూడురోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని.. ప్రజలంతా ఇప్పటికే టీడీపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. అందుకే తమ ప్రచారానికి ఈస్థాయిలో స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు తొండపాటి రమేష్, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, ఐఎంఎం బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నార్పలలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

నార్పల : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండల పరిధిలో పలు పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను సెక్టార్ అధికారులు గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని దిగుమర్రి, తుంపెర గ్రామాలను సందర్శించి విద్యుత్, నీరు, బ్యారీ కేడింగ్, సీసీ కెమెరాలు, తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలింగ్ రోజు శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి ఉమాదేవి, బిఎల్‌ఓలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండలంలోని శ్రీరంగాపురం, బూదివర్తి , ఎన్.గుండ్లపల్లి, యలగలవంక, నరసాపురం, రమణేపల్లి గ్రామ పంచాయతీల్లోని పొలింగ్ కేంద్రాలను ఎంసిసి అధికారి సుబ్బరాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లలో నీటి వసతి, తాగునీరు, ర్యాంపు, సీసీ కెమెరాలు వంటి వాటిని పరిశీలించారు. ఎన్నికల రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామాంజనేయులు, వీడియో గ్రాఫర్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ అశోక్, బిఎల్‌ఒలు రామమోహన్, రుద్రాంబిక, నాగార్జున, ఉమాశంకర్, రాజు పాల్గొన్నారు.

బెలుగుప్ప మండలంలో పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఒఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

కార్మికులకు మజ్జిగ, ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న అధికారులు

అనంతపురం కార్పొరేషన్ : మండువేసవిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు కమిషనర్ మేఘ స్వరూప్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని మూడవ సర్కిళ్లలో హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి మంచినీరు, ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 3వ సర్కిల్ ఎస్ఐ ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, రెగ్యులర్ ఉద్యోగ కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు ఎల్.ముత్తురాజు, ఎం.నల్లప్ప, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆదినారాయణ, కమిటీ సభ్యులు, జయరాం, నారాయణస్వామి, సీనా, ఇమాంబి, కార్మికులు పాల్గొన్నారు.

పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న సవితమ్మ

పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరికలు

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని కంబాలపల్లి వైసిపి ఎంపిటిసి రమేష్‌యాదవ్, ఆయన అనుచరులు గురువారం టిడిపిలో చేరారు. రమేష్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరామని తెలిపారు. రమేష్‌యాదవ్‌తో పాటు 17 వైసిపి కుటుంబాలు కంబాలపల్లి సర్పంచి మంజునాథ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరగా వారికి పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో అంగడి ఆంజనేయులు, బాలాజీ, బెస్త ఆదినారాయణ, బెస్త ఆంజనేయులు, సజ్జప్ప గారి ఆంజనేయులు, చిన్నప్ప గారి పాపన్న, ఆదినాయక్, రామునాయక్, మేకల లక్ష్మీనాయక్, ఆదిశేషప్ప, ఎరుకల క్రిష్టప్ప, జనార్ధన్, కోగిర సంజీవరెడ్డి, నాగార్జున, బాలాజీ నాయక్, గోపాల్ ఉన్నారు. అలాగే ఎం.కొత్తపల్లి పంచాయతీలోని ఎం.కొత్తపల్లికి చెందిన 7 కుటుంబాలు సర్పంచి, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో టిడిపిలో చేరగా వారికి సవితమ్మ పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. సవితమ్మ మాట్లాడుతూ టిడిపిలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కంబాలపల్లి సర్పంచి మంజునాథ్, ఎం.కొత్తపల్లి సర్పంచి నాగరాజు, అంజనప్ప, హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : మండలంలోని కొడవగానిపల్లి గ్రామంలో వైసిపికి చెందిన పలు కుటుంబాలు గురువారం వైసిపిలో చేరాయి. గ్రామానికి చెందిన నారాయణస్వామి, రమేష్, సత్తి, రవికుమార్, పూల బావయ్య, ఆంజనేయులు, రమణ, చెన్నకేశవులు, పవన్, ఎం.విశ్వనాథ్, టి.రవి, జి.చంద్రతో పాటు పలు కుటుంబాలు పుట్టపర్తిలోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరగా పల్లె పసుపు కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మండలంలోని ఇండ్ల వెంకటంపల్లికి చెందిన పలు వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరగా పల్లె పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వాలంటీర్ సుష్మ, సంతోష్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, వెంకటనారాయణ, జయశంకర్, హనుమంతరెడ్డి, మల్లికార్జునరెడ్డితో పాటు పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి వైసిపిని వీడి టిడిపిలో చేరినట్లు తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తామని వారు తెలిపారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు - 2024 నేపథ్యంలో జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈనెల 11వతేదీ నుంచి 14వ తేదీ వరకు 144 సెక్షన్ జిల్లాలో అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ స్టేషన్‌ల పరిసర ప్రాంతాలలో 200 మీటర్ల పరిసర ప్రాంతాల్లో ఏదైనా జనసమూహం ఇబ్బంది, శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తుందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం కోసం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 లోని 144 సెక్షన్ కింద అధికారాలను అమలు చేస్తూ ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిషేధం అమల్లో ఉంటుందన్నారు. చట్టవిరుద్ధమైన సమావేశాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా, 5గురు కంటే ఎక్కువగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఆయుధాలు, తుపాకీలు, లాఠీలు, కర్రలు, రాళ్లు వంటివి వెంట తీసుకువెళ్లడం, ప్రదర్శించడం నిషేధమన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : డిహెచ్‌పిఎస్

పలు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్ మద్దతుగా ప్రచారం చేస్తున్న డిహెచ్‌పిఎస్ అధ్యక్షులు హనుమంతు

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని దళిత హక్కుల పరిరక్షణ సమితి(డిహెచ్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం ఆయన మండలంలోని బుల్లసముద్రం, ఉప్పిడిపల్లి మనూరు, కల్లుమర్రి, సి.కొడిగేపల్లి, నలయనపల్లి, కేతే పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కె.సుధాకర్‌ని, హిందూపురం ఎంపీగా షాహిన్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంజనప్ప, హనుమంతరాయుడు, పూజారి రవీంద్ర, గోవిందప్ప, చౌడప్ప, నారాయణప్ప, సోమప్ప, లక్ష్మమ్మ, సరోజమ్మ, కేతేపల్లి చరణ్ పాల్గొన్నారు.

Format C-1

(For candidate to publish in News papers, TV)

Declaration about criminal cases

(As per judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **YELLAREDDY GARI VISWESWARA REDDY** Son of **Late YELLAREDDY GARI NARAYANA REDDY AGE 64 YEARS, Door No. D.No.2-18, OC COLONY, RAKETLA VILLAGE, URAVAKONDA MANDAL-515822, ANANTHAPURAMU DIST, ANDHRA PRADESH.**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH.**

Name of constituency : **149-URAVAKONDA ASSEMBLY CONSTITUENCY.**

I, YELLAREDDY GARI VISWESWARA REDDY (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case	Section(s) of Acts concerned and brief description of offences(s)
1.	The Hon'ble Prl. Assistant Sessions Judge, Ananthapuramu	S.C.448 /2023 (Cr.No. 4/2010 of No.III Town Police Station Ananthapuramu)	For Consideration of charges	U/s 147, 148, 448, 109, 324, 307, 332, 380, 436, 452 r/w 149 IPC and Section 7(1) Criminal Amendment Act and on 07-01-2010 T.V-5 Channel Telecasted News that, the Ambani brothers of Reliance Industries conspired with pilots to kill former Chief Minister Dr.Y.S. Rajasekhar Reddy as a result at about 10.00 PM crowd of people enter into Reliance Mart, Anantha puramu and destroyed.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date of order	description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	The Hon'ble Special Judicial Magistrate of First Class (Railways) Guntakal, In STC.579/2013 Dt:13-07-2016	Cr.No.720/2009 of RPF Ananthapuramu Police Station U/s 147 and 174-A of Railway Act. Trespassed in to railway premises at the time of Samaikhya Andhra movement and The Hon'ble Court imposed only fine of Rs.800/- & said fine amount paid on 13.07.2016.	The Hon'ble Court imposed only fine of Rs.800/-.
2.	The Hon'ble Special Judicial Magistrate of Second Class (Railways) Dharmavaram. STC.126/2019 Dated:15-02-2019	Cr.No.353/2018 of RPF Dharmavara Railway Police Station U/s 147 of Railway Act. Trespassed in to railway premises and The Hon'ble Court imposed only fine of Rs.150- & said fine amount paid on 15-02-2019.	The Hon'ble Court imposed only fine of Rs.150/-.

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd - **YELLAREDDY GARI VISWESWARA REDDY**
YSRCP CONTESTING CANDIDATE
149-URAVAKONDA ASSEMBLY CONSTITUENCY

రోడ్ షో నిర్వహిస్తున్న టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె పార్థసారథి, సవితమ్మ

నియంత పాలన మూడురోజుల్లో అంతం

సైకోకు స్వస్తి చెప్పి సైకిల్ పాలన తెచ్చుకుందాం

టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారథి, సవితమ్మ

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఐదేళ్ల నియంత పాలన మరో మూడు రోజుల్లో అంతమవుతుందని, అభివృద్ధి, సంక్షేమ మాంత్రికుడు చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందని టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, హిందూపు రం పార్లమెంట్ అభ్యర్థి బికె.పార్థసారథి సోమందేపల్లిలో రోడ్ షో నిర్వహించగా విశేష స్పందన లభించింది. వారు మాట్లాడుతూ వైసిపి పాలన అంతమయ్యే రోజులు చాలా దగ్గర పడ్డాయని, ప్రజలందరూ రౌడీ రాజ్యాన్ని అంతం చేసి సైకిల్ పాలన తెచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఐదేళుగా సైకో పాలనతో విసిగు చెంది, ఎన్నికల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారన్నారు. టిడిపి యువ నాయకులు కత్తి మారుతి అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, చంద్రశేఖర్, డివి. ఆంజనేయులు, వెంకటరమణ పాల్గొన్నారు.

సైకో పాలనను అంతమొందిద్దాం

గోరంట్ల : రాష్ట్రంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సైకో పాలనను అంతమొందిద్దామని టిడిపి హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బికె.పార్థసారథి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వారు పట్టణంలోని కసిరెడ్డిపల్లి వద్ద నుంచి గుమ్మయ్యగారిపల్లి వరకూ రోడ్ షో నిర్వహించారు. వారికి టిడిపి జిల్లా కార్యదర్శి వేణు రాయల్ యాపిల్ గజమాలతో స్వాగతం పలికారు. చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, బొబ్బిలి రామ్మోహన్, పసుపు లేటి శ్రీనివాసులు, మైనార్టీ యువ నేత ఉమర్‌ఖాన్ వేర్వేరుగా క్రేన్‌తో యాపిల్ గజమాల వేసి స్వాగ తం పలికారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు సవితమ్మ, పార్థసారథి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజున సైకో పాలనకు ఓటర్లు చమరగీతం పాడాలన్నారు. రాష్ట్రంలో జగన్ దౌర్జన్యాలు, విధ్వంసాల వల్ల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి సైకో పాలన పోవాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించకపోవడంతో రైతులు తమ భూములను బీడుగా మార్చుకోవాల్సి వచ్చింద న్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. నియంత పాలన మరో మూడు రోజుల్లో ముగియనుందన్నారు. వారితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వత్థరెడ్డి, నరసింహులు, యువశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

రాష్ట్ర ఉపాధ్యక్షులు కెటి.శ్రీధర్, ఎమ్మెల్యే అభ్యర్థి పి.నరసింహప్ప

ప్రజాశక్తి-సోమందేపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెటి.శ్రీధర్,పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పి.నరసింహప్ప పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వారు కాంగ్రెస్, సిపిఎం నాయకులతో కలిసి పెనుకొండ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. పట్టణంలోని తోటగేరి, ప్రధాన రహదారి గుండా ఎస్‌కెడి సర్కిల్‌లోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్దకు చేరకుని పూలమాల వేశారు. దర్గా సర్కిల్, అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బోయపేటలో వాల్మీకి విగ్రహానికి పూలమాలమాల వేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కెటి.శ్రీధర్, నరసింహప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల, పెనుకొండ అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో చంద్రబాబు, జగన్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా, విభజన హామీలతో పాటు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, నిరుపేద మహిళలకు ప్రతి నెలా రూ. 8,333, ఇళ్లు లేని వారికి రూ. 5 లక్షలతో ఇళ్లు, ఉచిత విద్య, వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేల పింఛను, ఉపాధి కూలీలకు రోజుకు కనీస వేతనం రూ. 400, నిరుద్యోగులకు ఉద్యోగాలు, తదితర పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గంగాధర్, నరహరి, నిస్సార్, గోవిందప్ప, సిపిఎం నాయకులు హనుమయ్య, వెంకటరాముడు, నారాయణ, తిప్పన్న, ముస్లిం మైనారిటీ నాయకులు, కాంగ్రెస్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసిన కెటి.శ్రీధర్, ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహప్ప

జగన్ పాలనలో వ్యవసాయం నిర్వీర్యం : అమిలినేని

సమావేశంలో మాట్లాడుతున్న కాపు, టిడిపి అభ్యర్థి అమిలినేని

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

జగన్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు పేర్కొన్నారు. మండలం లోని ఎం.కొండాపురం గ్రామంలో గురువారం పలు రైతు కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరగా వారికి అమిలినేని టిడిపి కండువా వేసి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో అష్టకష్టాలు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణాలు, పరికరాలు ఇచ్చిన దాఖలు లేవన్నారు. గత ఐదేళ్లలో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని దుయ్యబట్టారు. ఇలాంటి దొంగ, దౌర్భాగ్యపు పాలనను అంతమొందించడానికే టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల్లో ఏకపక్షంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. ఇసుక దొరక్క సామాన్య ప్రజలు కనీసం మరుగుదొడ్లు కూడా కట్టించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని వాపోయారు. కళ్యాణదుర్గం అభివృద్ధి టిడిపితోనే సాధ్యమనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి త్రివేణిలాల్‌కృష్ణ పాల్గొన్నారు.

'దుర్గం' రైతులకు ద్రోహం చేసిన జగన్ : కాపు

కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంత రైతులకు సిఎం జగన్ తీరని ద్రోహం చేశారని రాయదుర్గం తాజా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని ప్రజా వేదిక వద్ద గురువారం కాపు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమలినేని సురేంద్రబాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వైపి.రమేష్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబును విమర్శించడం తప్ప ఈ ప్రాంత రైతులకు ఏమి సహాయం చేశాననే విషయాలపై మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. రెండుసార్లు ఈ ప్రాంతంలో పర్యటించినా బిటిపి కెనాల్ అభివృద్ధిపై నోరు మెదపకపోవడం దౌర్భాగ్యం అన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బిటిపి ప్రాజెక్టుకు నీరు అవసరం లేదని అసెంబ్లీలో జీవో తెచ్చారని గుర్తుచేశారు. ఈ విషయం తాజా మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌కు తెలిసినా నోరు మెదపక పోవడంపై నిలదీశారు. జగన్ ఎన్నికల సభల్లో కల్లిబొల్లి మాటలు చెబుతూ విమర్శలతో కాలయాపన చేశారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధిపై స్పష్టత ఇవ్వకపోవడం ఆయన అరాచక పాలనకు నిదర్శనం అని దుయ్యబట్టారు.

పాత్రికేయులపై దాడి హేయం : టిడిపి అభ్యర్థి అమిలినేని

వైసిపి పాలనలో పాత్రికేయులకు స్వేచ్ఛ కరువైందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గం గురువారం నిర్వహించిన సిఎం సిద్ధం సభను కవర్ చేసేందుకు వెళ్లిన ఈనాడు పాత్రికేయుడు రమేష్‌పై వైసిపి గుండాలు దాడి చేయడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుతంగా కవరేజ్ చేయాల్సిన పాత్రికేయులకే రక్షణ కరువైతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వైసిపి మూకల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్‌ను సురేంద్రబాబు పరామర్శించా రు. రమేష్‌కు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

Format C-1

Declaration about criminal cases

{As per the Judgment date 25th September 2018 of Hon'ble Supreme court in WP (Civil) No: 536 of 2011 (Public Interest Foundation and others Vs. Union of India and another}

Name and address of the Candidate : **KAPU DAMODAR REDDY**
Name of Political Party : **INDEPENDENT CANDIDATE**
Name of Election : **APLA-2024**
Name of Constituency : **149-URAVAKONDA ASSEMBLY CONSTITUENCY**

I, KAPU DAMODAR REDDY, S/o. Late Kapu Krishna Reddy, aged 32 years, a candidate for the above mentioned elections, declare for Public information the details about my criminal antecedents

A) Pending Criminal Cases

SL. No.	Name of the Court	Case No. and Date	Status of Case	Section of Acts concerned and brief description of offence
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

B) Details about cases of conviction for criminal cases

	Nill	Nill	Nill	Nill

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- KAPU DAMODAR REDDY
INDEPENDENT CONTESTING CANDIDATE
149-URAVAKONDA ASSEMBLY CONSTITUENCY

వైసిపి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

రోడ్‌షోలో మాట్లాడుతున్న దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

హిందూపురంలో వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని వైసిపి పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తచెరువులో గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దుకుంట మాట్లాడుతూప్రతి పంచాయతీలోనూ గ్రామ సచివాలయాలు నెలకొల్పి ప్రజలకు మెరుగైన సేవలను వైసిపి ప్రభుత్వం అందించిందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించానన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలను అమ్ముకున్నారని ఆరోపించారు. సత్య సాయి జిల్లా తీసుకొచ్చిన ఘనత తనకే దక్కిందన్నారు. సేవ చేసే వారికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, పరిశీలకుడు రమణారెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, దాల్మిల్ సూరి, మహాలక్ష్మి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, నాయకులు వాల్మీకి శంకర్, ఆలకుంట్ల మధు, భాస్కర, వెంకటరాముడు, అంగడి సత్తి, పెయింటర్ కేశవ, ధనుంజయ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇచ్చి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక ప్రజలను కోరారు. ఈ మేరకు గురువారం ఆపార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్‌తో కలిసి పట్టణంలోని పలు వార్డులలో రోడ్‌షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను ఇప్పటికే గుర్తించామన్నారు. వాటిని ఒక ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే మరో సారి జగనన్నను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్ బలరామిరెడ్డి, మల్లిక బాను, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పట్టణంలోని చిత్రావతి వంతెన సమీపంలో కదిరికి వెళ్లే బస్టాండ్ రహదారిలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. గురువారం సెబ్ డీఎస్పీ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాలు... నల్లమాడ వైపు వెళ్లే రహదారిలో వాహనాలు తనిఖీల్లో 35 బాక్సుల మద్యంతో పాటు నిందితులు శంకర్రావు, నరసింహుడు, పవన్ కుమార్‌ను అరెస్టు చేశారు. మద్యం విలువ సుమారు రూ. 2.52 లక్షలు ఉంటుందని డిఎస్‌పి తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరా చేయడం నేరమని ఆ వాహనాన్ని సీజ్ చేసి నిందితులను రిమాండ్‌కు పంపామని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ అన్నయ్య బాబు, ఎస్ఐ రమణారెడ్డి, సిబ్బంది నాగభూషణం, పోలక్క, రామాంజనేయులు, రంగనాయకులు, భాస్కర్ పాల్గొన్నారు.

పైపులైన్ ధ్వంసం

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల కేంద్రం సమీపంలో వద్దిరెడ్డిపల్లి వద్ద దోబీ ఘాట్ వద్ద పైపులైన్ ధ్వంసం చేసినట్లు రజకులు తెలిపారు. ఈ మేరకు ఆసామాజిక వర్గానికిచెందిన శివ, చంద్రకుమార్, పి గంగాధర్, బాబు మాట్లాడుతూ దాదాపు 30 రజక కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని అన్నారు.దోబీ ఘాట్ వద్ద పైపులైన్ గతంలో ఒకసారి ధ్వంసం చేశారని అన్నారు.రెండోసారి బుధవారం రాత్రి పైపులైన్ సంబంధించిన గేట్‌వాల్, కులాయిలు తదితర వాటిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎస్ఐ తమ సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

మసీదు అభివృద్ధికి విరాళం

తనకల్లు : మండల పరిధిలోని బాలసముద్రం గ్రామపంచాయతీ నల్లగుట్లపల్లిలో మసీదు అభివృద్ధికి కొర్తికోట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ఎస్‌కె. మస్తాన్ వలి రెండు లక్షల రూపాయల విలువైన చెక్కును నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో కొర్తికోట గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంతగూటికి టిడిపి కౌన్సిలర్

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ లోని మూడవ వార్డు కౌన్సిలర్ సాయిలీల మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో సొంతగూటికి చేరారు. సందర్భంగా కౌన్సిలర్ సాయిలీల భర్త రమణ మాట్లాడుతూ 2019 మున్సిపల్ ఎన్నికలలో తాము టిడిపి తరపున మూడో వార్డు కౌన్సిలర్ గా గెలిచి కొందరి మాట విని వైసీపీలో చేరామన్నారు. అయితే తాము చేరినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు. దీంతో విరక్తి చెంది సొంత గూటికి చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని అలాగే పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పల్లె రఘునాథ్ రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ యువ నాయకులు రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపితో అన్ని వర్గాలకు అన్యాయం : చిలకం

ధర్మవరంలో పాదయాత్ర చేస్తున్న చిలకం మధు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి రాష్ట్రంలో జగన్‌ను, ధర్మవరంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. చిలకం గురువారం పట్టణంలోని శివానగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక జనసేనపార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర పట్టణంలోని 40వార్డుల్లో చేపట్టారు. చిలకం మాట్లాడుతూ వైసిపి పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఎన్నికలకు ముందు జగన్ అనేక హామీలు గుప్పించి తీరా అధికారంలోకి వచ్చాక ప్రజలనే కాదు ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు. ఇక ధర్మవరంలో కేతిరెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలకు అంతే లేదన్నారు. చేనేత పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యమైం దన్నారు. ధర్మవరం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్‌ను, ఎంపిగా టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యామ్‌కుమార్, రాజారెడ్డి, వెంకటరెడ్డి, నాయుడునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ప్రజాశక్తి-పుట్టపర్తి

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల కన్వీనర్ నజీర్‌బాషా తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన కొత్తచెరువులోని కూరగాయల సంత, బస్టాండ్ కూడలి, బీసీ కాలనీలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 500కే గ్యాస్ సిలిండర్, రూ. 4వేల పింఛను, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపికి ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. మోదీ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఇలాంటి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. వామపక్షాల పొత్తుతో బరిలో ఉన్న మధుసూదన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, షాహిన్‌ను ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శామీర్‌బాయ్, సనావుల్లా, రామంజి, ఆదిల్, రాహుల్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-లేపాక్షి

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా పేర్కొన్నారు. ఆయన గురువారం లేపాక్షిలో భారీ ర్యాలీతో పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందకుగా ఆయనకు స్థానిక పార్టీ నాయకులు ఘన స్వాఘతం పలికారు. ఆయన మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎవరు ఎంత డబ్బు ఇచ్చినా తీసుకోండి.. ఓటు మాత్రం హస్తం గుర్తుకే వేయాలని కోరారు. స్థానికంగా ఉండి ప్రజల కోసం పని చేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. సిపిఐ నాయకుడు దాదాపీర్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మతతత్వ బిజెపిని నమ్మి ఎవరూ ఓట్లు వేయవద్దని సూచించారు. అనంతరం

అభ్యర్థి ఇనాయతుల్లా


ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఇనాయతుల్లా

వీధుల్లో తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాని ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సద్రుద్దీన్, అన్సర్, మహిళలు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కదిరి అర్బన్

పట్టణంలోని 34వ వార్డులో గురువారం తిరుపాల్ ఆధ్వర్యంలో 50 మంది జనసేనపార్టీలో చేరారు. వారికి స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ జనసేన కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ అండగా ఉంటుందని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, వచ్చే ఎన్నికల్లో కష్టపడి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గోపి, భరత్, భార్గవ్, నంద కిషోర్, పిట్టు, మౌనికుమార్, అరుణ్, గణేష్, తరుణ్, గణేష్, సందీప్, నరసింహులు ఉన్నారు. కార్యక్రమంలో నల్లచెరువు, గాండ్లపెంట కన్వీనర్లు రవికుమార్, రవీంద్రనాయక్, టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ప్రతాప్, గంగరాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారితో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్

ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని కల్లుమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిఎంహెచ్ఒ మంజువాణి సందర్శించారు. ఆమె ఒపి రిజిస్టర్, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులు, ఫీల్డ్‌కు సంబంధించిన రిపోర్టులను పరిశీలించారు. ఆసుపత్రిలో నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కరిస్తానని తెలిపారు.

చేనేతలకు అండగా నిలిచిన వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-వజ్రకరూరు

చేనేతలకు అండగా నిలిచిన వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉరవకొండలోని తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో చేనేత కులాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ సంక్షేమ పథకాలు పొందిన ప్రతి చేనేత కార్మికుడూ బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ప్రచారం చేయాలన్నారు. చేనేత కార్మికుల పిల్లలు నేడు ఇంజనీర్లు, డాక్టర్లుగా, మిగిలిన ఉన్నత విద్యకు సంబంధించి పలు కోర్సులు చదువుతున్నారంటే ప్రధాన కారణం నాడు వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ అన్నారు. అంతేగాకుండా చేనేత మగ్గాలను ఆధునీకరించేందుకు సహాయం అందించారన్నారు. చేనేత సహకార సంఘాలను శక్తివంతం చేశారన్నారు. ఎన్నికలప్పుడు నేతన్నలకు చెప్పిన మాట నెరవేరుస్తూ జగన్ అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2019లో మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సిఎం జగన్ పుట్టిన రోజు వైఎస్ఆర్ నేతన్న నేస్తం తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆ రోజు నుంచి నేతన్నలకు తోడుగా నిలబడ్డారన్నారు. సామాజిక పింఛన్ల రూపంలో 50 ఏళ్లకే పింఛన్లు మంజూరు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ఉరవకొండలోని చేనేతల ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కోసం రెండు క్లస్టర్లు మంజూరు చేయించిన ఘనత కూడా తమదే అన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు విషయంలో కూడా చేనేతలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపికి అండగా నిలబడి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేతలతో వైసిపి పట్టు, చేనేత విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ ప్రతులను పరిశీలిస్తున్న జెసి కేతన్‌గార్గ్

స్ట్రాంగ్ రూమ్ తనిఖీ

వజ్రకరూరు : ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్లు, మెటీరియల్ మేనేజ్‌మెంట్ స్ట్రాంగ్‌రూమ్‌ను ఉరవకొండ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ గురువారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మెటీరియల్ మేనేజ్‌మెంట్ స్ట్రాంగ్ రూమును పరిశీలించి ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 2109 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్‌కి సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు ఉండటం వల్ల పోలింగ్ కంపార్ట్‌మెంట్ సైజు పెంచాల్సి వచ్చిందని తెలిపారు.

జిల్లా సరిహద్దుల్లో నిఘా మరింత పెంచాలి

ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రవికుమార్

రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రవికుమార్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎన్నికలు దగ్గర పడిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో నిఘా తీవ్రతరం చేయాలని ఎన్నికల పోలీసు అబ్జర్వర్ రవికుమార్ పోలీసులను ఆదేశించారు. గురువారం కర్నాటక సరిహద్దుల్లో ఉన్న కంబదూరు చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో కర్నాటక నుంచి జిల్లాలోకి లిక్కర్, డబ్బు, ఎన్నికల ఉచితాలకు సంబంధించిన వస్తువులు ఏవీ అక్రమంగా రవాణా కాకూడదన్నారు. చెక్‌పోస్టు మీదుగా వెళ్లొచ్చే రహదారిపైనే కాకుండా అడ్డదారులు, కాలినడక దారులు, బండి రస్తాలపై నిఘా వేసి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. సరిహద్దు గ్రామాలు, కర్నాటక నుంచి జిల్లాలోకి వచ్చే దారులన్నింటిపై గట్టి నిఘా వేయాలన్నారు. ఇటు జిల్లా సరిహద్దు ప్రాంతాల పోలీసులు, అటు కర్నాటక సరిహద్దు ప్రాంతాల పోలీసులు సమన్వయంతో కృషి చేసి కర్నాటక లిక్కర్, డబ్బు, తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, సి.ఐలు నాగరాజు, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టిడిపికి ఓటేయాలి

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా

ఎన్నికల ప్రచారం చేస్తున్న శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-పుట్లూరు

రాష్ట్రంలో పూర్తిగా కుంటుపడిన అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే తప్పనిసరిగా టిడిపికి ఓటు వేయాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం యల్లనూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. నీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఇసుక మాఫియాను అరికడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

వజ్రకరూరు : ఉరవకొండ పట్టణంలోని ఐటిఐలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. మొదటి విడత కౌన్సిలింగ్‌లో వివిధ ట్రేడ్‌లలో సీట్లకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐటిఐ.ఏపీ.గౌ.ఇన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకోడానికి ఈనెల 9వతేదీ నుంచి వచ్చేనెల 10వ తేదీ వరకూ సమయం ఉందన్నారు. కావున అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సందేహాలు, సందేహాలకు సెల్..99851 46746, 99493 61066ను సంప్రదించాలని కోరారు.

ఓటర్లు చైతన్యవంతంగా ఆలోచించాలి

అనంతపురం : ఓటర్లు చైతన్యవంతంగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అరసం జిల్లా అధ్యక్షులు బి.ఈశ్వర్‌రెడ్డి స్వగృహంలో 'ఎన్నికల భారతం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో ఆలోచించి మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. శాంతినారాయణ మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాలని ఎత్తిచూపుతూ అరసం మంచి కవితా సంకలనం తీసుకోవడం సంతోషకరమన్నారు. ప్రధాన వక్త తూముచెర్ల రాజారాం మాట్లాడుతూ చాలా విలువైన కవితలు, సమాజాన్ని ఆలోచింపచేటట్లు చేసే కవితలు అన్నారు. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నాని నాగేంద్ర, ఏలూరు యంగన్న, సి.వెంకటరామిరెడ్డి, నాగేశ్వరాచారి, డి.అనితమ్మ, తన్నీరు నాగేంద్ర, కంబదూరు షేక్ నబీరసూల్, జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల భారతం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

బిజెపి విధానాలు దేశానికి ప్రమాదం

ప్రజాశక్తి-గుంతకల్లు

కేంద్రంలో మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ విధానాలు దేశానికి ప్రమాదకరమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ అన్నారు. గురువారం పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ప్రజల ప్రాథమిక, జీవించే హక్కుకు తీవ్ర విఘాతం ఏర్పడిందన్నారు. అణగారిన ప్రజలకు ఉన్న రిజర్వేషన్లను కూడా తొలగించే కుట్రలను చేస్తున్నారన్నారు. ముఖ్యంగా హిందూ, ముస్లిముల మధ్య ఘర్షణలు సృష్టించడం, విద్వేష పూరిత ప్రసంగాలు చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం, ఉద్యోగులు, కార్మికులను విధుల నుండి తొలగిస్తుండడంతో కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పార్టీతో రాష్ట్రంలోని టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం బాధాకరమన్నారు. కావున ప్రజలు ఆయా పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు నాయకులు రఘునాథ్‌రెడ్డి, సత్తార్, జిలాన్, పిఓడబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి ఆశాబీ, మాబున్నీ, బాషా, గోపీ, రాందాస్, నారాయణ, రఘు, సురేంద్ర పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

బెళుగుప్ప : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు మద్దతుగా మండల టిడిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా బెళుగుప్ప తండాలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు పయ్యావుల కేశవ్, అంబికా లక్ష్మీనారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వన్నూరుస్వామి, మల్లికార్జున, కంచి రాముడు, ప్రభాకర్‌నాయక్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

బీటెక్, బీఫార్మసీ ఫలితాలు విడుదల

అనంతపురం : జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బిటెక్, బీ.ఫార్మసీ పరీక్షల ఫలితాలు గురువారం విడుదల చేసినట్లు పరీక్షల విభాగం డైరెక్టర్ ఇ.కేశవరెడ్డి, వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీ.టెక్ 4వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్ పరీక్షకు 14,263 మంది విద్యార్థులు హాజరుకాగా 13,944 మంది పాసైనట్లు తెలిపారు. అదేవిధంగా బీఫార్మసీ 4వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, సప్లిమెంటరీ (ఆర్15) పరీక్షలకు 2,492 విద్యార్థులు హాజరుకాగా 1958 మంది పాసైనట్లు ఎలిపారు. పరీక్షా ఫలితాల కోసం జెఎన్‌టియు వెబ్‌సైట్ www.jntua.ac.inను సంప్రదించాలని కోరారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

వజ్రకరూరు : గర్భిణుస్త్రీలు తనతోపాటు గర్భంలో ఉన్న శిశువు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ సూచించారు. గురువారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కింద 40 మంది గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులోఈ భాగంగా రక్తం, బిపి వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఎఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు సునీత, జినాతున్నీసాలు, ల్యాబ్ టెక్నీషియన్ రాణీ, ఫార్మాసిస్టు మంగమ్మ, సీఓ.భగవాన్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఎన్నికల ప్రచారం

శింగనమల : ఎన్‌డిఎ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణకు మద్దతుగా జనసేన మండల అధ్యక్షులు తోట ఓబులేసు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని లోలూరు, రఘునాథపురం, ఆకులేడు, మదిరేపల్లి, గురుగుంట్ల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్‌డిఎ ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట రామమోహన్, నరసప్ప, అశ్వర్థం, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న జనసేన, టిడిపి నాయకులు

'ఇండియా వేదిక'ను గెలిపించుకుందాం

సిపిఎం వజ్రకరూరు మండల కన్వీనర్ విరూపాక్షి

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించడంతోపాటు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకుందామని వజ్రకరూరు సిపిఎం మండల కన్వీనర్ విరూపాక్షి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి సతీమణి సుభద్రాదేవి పిలుపునిచ్చారు. గురువారం వజ్రకరూరు మండల పరిధిలోని ధర్మపురి గ్రామంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గత పదేళ్లలో బిజెపి చేసిన అరాచకాలు, మత విద్వేషాలను ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అవలంభించే విధానాలను రాష్ట్రంలో కూడా వైసిపి, టిడిపిలు అనుసరిస్తున్నాయన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దర్శనారెడ్డి, సిపిఎం నాయకులు సుధాకర్, రంగమ్మ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, సిపిఎంల నాయకులు

పలువురు కాంగ్రెస్‌లో చేరిక

యువనేత వై.నిఖిల్‌నాథ్‌రెడ్డి సమక్షంలో ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన తిప్పేస్వామి, బాలప్ప, ఎర్రిస్వామి, బాషా, చెన్నయ్య, అన్వర్, దేవరాజు, తదితరులకు నిఖిల్‌నాథ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.

జనం గుండెల్లో నిలవడమే కమ్యూనిజం

కామ్రేడ్ సుబ్బారెడ్డి సంస్మరణ సభలో వి.రాంభూపాల్, విరసం వరలక్ష్మి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

'ఓ వ్యక్తి కుటుంబం కోసం పని చేస్తే ఆ కుటుంబం మాత్రమే గుర్తు పెట్టుకుంటుంది.. అదేవ్యక్తి కుటుంబంతోపాటు సమాజానికి పని చేస్తే ఆయన చనిపోయిన తర్వాత సమాజం కూడా గుర్తిస్తుంది.. ఇదే కమ్యూనిజం..' అని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, విప్లవ రచయితల సంఘం సంఘం సభ్యురాలు విరసం వరలక్ష్మి అన్నారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత గురువావరం యల్లనూరు మండలం వెన్నపూసపల్లి గ్రామంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ సుబ్బారెడ్డి సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కడప జిల్లాలో యురేనియం ఫ్యాక్టరీ ఏర్పాటు సమయంలో నాడు ప్రజాభిప్రాయ సేకరణ కోసం విరసం సభ్యులుగా వెళ్తే.. అక్కడ కనబడిన మొట్టమొదటి నాయకుడు కామ్రేడ్ సుబ్బారెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన పాత్ర చాలా ఉందన్నారు. ఆ ప్రజాభిప్రాయ సేకరణలో అధికార పక్షం అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ భయపడకుండా నిలబడిన వ్యక్తి సుబ్బారెడ్డి అని గురు చేశారు. పులివెందుల ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలను సుబ్బారెడ్డి ఎంతగానో ప్రోత్సహించారన్నారు. కమ్యూనిస్టులు ఎన్నిసార్లు ఓడిపోయినప్పటికీ అంతిమంగా విజయం సాధిస్తారన్నారు. ఇందుకు కామ్రేడ్ సుబ్బారెడ్డి కుటుంబం ఉదాహరణ అన్నారు. ఎందుకంటే మూడు తరాలుగా వారు కమ్యూనిస్టులుగా కొనసాగుతున్నారన్నారు. ఎన్నో ఒడిదుడుకులు, సమస్యలతో కొనసాగుతున్న కామ్రేడ్ సుబ్బారెడ్డి కుటుంబం నుంచి మనం ఎంతో గ్రహించాలన్నారు. పుట్టుక, చావు మధ్యలో సమాజం కోసం ఎంతో కొంత చేయగలగాలి అనేది ఒక కమ్యూనిస్టుకు మాత్రమే సాధ్యమన్నారు. ఎమర్జెన్సీ సమయంలో సుబ్బారెడ్డి దాదాపు 18 నెలలు జైల్లోనే ఉన్నారన్నారు. 1973 నాటి ఎమర్జెన్సీ మళ్లీ ప్రస్తుత బిజెపి ప్రభుత్వంలో వచ్చే అవకాశాలను చూస్తున్నామన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపిలు తమ మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ ప్రకటించకపోవడం కేంద్రంలోని మోడీ కారణమనానరు. ఎందుంటే ఇక్కడ అమలు చేస్తే ఇదే అంశాన్ని మిగతా రాష్ట్రాలు కూడా అడిగే అవకాశం ఉందని, దానివల్ల కేంద్రంలో ఉన్న బిజెపికి నష్టమని అడ్డుకున్నారని ఆరోపించారు. ఇకపోతే దేశవ్యాప్తంగా ఢిల్లీ రైతుల పోరాటంతో బిజెపి ఉలిక్కిపడుతోందన్నారు. భవిష్యత్తు రోజుల్లో రైతులు ఒక కూటమిగా ఏర్పడి ఎక్కడికక్కడ ప్రభుత్వాలను నిలదీస్తే తప్ప రైతాంగం కోలుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల నాయకులు సృజన్, రైతు సంఘం నాయకులు రాజారామిరెడ్డి, రమేష్, ఓబులేష్ కామ్రేడ్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, పలు గ్రామాలకు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి

పాతూరులో 'అనంత' ముమ్మర ప్రచారం

అనంతపురం :

నగరంలోని పాతూరులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్‌తో కలిసి కూరగాయల మార్కెట్, హోల్‌సెల్ వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చాక అనంతపురం రూపురేఖలు మార్చానన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

వైసిపితోనే మహిళా సంక్షేమం, సాధికారత

ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

వైసిపి ప్రభుత్వ పాలనలోనే మహిళా సాధికారతతోపాటు, మహిళల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ఉరవకొండ మండలం లత్తవరం, లత్తవరం తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సిఎం జగన్ ఎన్నో చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవం పెంచారన్నారు. ఆఖరికి గతంలో చంద్రబాబు మోసం చేసి ఎగ్గొట్టిన రూ.25 వేల కోట్ల బకాయిలను కూడా జగనే చెల్లించారని గుర్తు చేశారు. కాగా లత్తవరం నుంచి లత్తవరం తండా, షేక్షానుపల్లి చెరువులకు తాము నీరిస్తామంటే పయ్యావుల కేశవ్ అడ్డుకున్నాడని విమర్శించారు. రైతుల మధ్య చిచ్చు పెట్టి అప్పటికే తవ్విన కాలువను పూడ్చి వేయించాడని ఆరోపించారు. ఇలా రైతుల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవడం ఉత్తర కుమారుడు పయ్యావులకే సాధ్యమన్నారు. అందుకే ఈ చెరువులకు ఎలాగైనా నీరిచ్చి తీరాలని సిఎం జగన్‌తో మాట్లాడి కెనాల్ భూములు కోల్పోయిన రైతులకు రూ.3కోట్ల పరిహారం మంజూరు చేయించామన్నారు. ఎన్నికల తర్వాత అవి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఇకపోతే మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే వైసిపికి ఓటు వేయాలని అడిగిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగం ప్రకారం పౌరుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యమని జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ సూచించారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జెవివి కార్యాలయంలో పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శాస్త్రీయ దృక్పథానికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వ్యవహారాల్లో మతం జోక్యం మితిమీరి పోయిందని, దాన్ని కట్టడి చేసి చైతన్యంతో కూడిన శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించి, ప్రజలకు మద్దతుగా నిలవాలన్నారు. దేశం, రాష్ట్రంలోని ప్రజలకు అవసరమైన అనేక అంశాలతో కూడిన విద్య, ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, నీటి వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి వాటి అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చాలని తెలియజేస్తూ పీపుల్స్ మేనిఫెస్టోను రూపొందించినట్లు వివరించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి నగర అధ్యక్ష, కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు, నాయకులు గాంగేనాయక్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, రామకృష్ణ, ప్రసాద్‌రెడ్డి, శశికళ, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న జెవివి నాయకులు

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

'అనంతపురంలో కొన్ని కాలనీలు చూస్తుంటే నగరమో.. పల్లెటూరో.. అర్థం కావడం లేదు.. ఒక్కసారి ఆశీర్వదించి నాకు అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపుతా..' అంటూ అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం నగరంలోని 39వ డివిజన్ లక్ష్మీనగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ గడ్డం సుబ్రమణ్యం లాంటి సీనియర్ నాయకులు తనను ఆశీర్వదించడానికి రావడం సంతోషంగా ఉందన్నారు. తమకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే.. తాము ఎప్పుడో గెలిచామనిపిస్తోందన్నారు. ఇప్పుడు మెజార్టీ కోసమే తమ ప్రయత్నం అన్నారు. కానీ ప్రజల ఇబ్బందులు చూస్తుంటే మాత్రం చాలా బాధగా ఉందన్నారు. కాలనీల్లో కనీసం డ్రెయినేజీలు, తాగునీరు, చివరకు వీధిలైట్లు కూడా సరిగా ఏర్పాటు చేయలేని దుస్థితిలో పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల కోట్ల అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కచ్చితంగా టిడిపి అధికారంలోకి వస్తుందని, సమస్యలన్నీ పరిష్కరించి నగరాభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీవుల్లా, సీనియర్ నాయకులు గడ్డం సుబ్రమణ్యం, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మోద్దీన్, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, మాజీ కార్పొరేటర్ వడ్డే భవానీ, టిడిపి నాయకులు చేపల హరి, కూచి హరి, మోహన్ కుమార్, నెట్టం బాలకృష్ణ, లక్ష్మీనాయుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దగ్గుపాటి ప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు